# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గురువారం 04 జనవరి 2024


## సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలు



కడప వైద్యవిభాగం, జనవరి 3, ప్రభాతవార్త

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే 193వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక పాత రిమ్స్‌లోని బీసీ సంక్షేమ సం ఘం కార్యాలయంలో మహిళా అధ్యక్షురాలు వల్లూరు నారాయణమ్మ ఆధ్వర్యంలో పూలే చిత్ర పటానికి పూలతో ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా వచ్చిన డా.నీలవేణి, ఉపాధ్యాయురాలు మల్లేశ్వరి, లక్ష్మీదేవిలు మాట్లాడుతూ భారతదేశ తొలి ఉపాధ్యాయురాలుగా చరిత్రకెక్కిన మహిళా మణిదీపం సావిత్రిబాయి పూలే అన్నారు. ఆమె చేసిన సేవలను కొనియాడారు. బీసీ మహిళాభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీలకు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను కేటాయించి విద్యా ఉద్యోగాల్లో బీసీ మహిళలకు ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ముఖ్య అతిథులుగా వచ్చిన డా.నీలవేణి, మల్లేశ్వరి, లక్ష్మీదేవిలను మహిళలు పూలమాలల తో పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, సీనియర్ బీసీ నాయకులు కల్యా సుధాకర్, మునిరత్నగౌడ్, ప్రధాన కార్యదర్శి త్రివిక్రం యాదవ్, ఉపాధ్యక్షులు పస్తం అంజి, మహిళలు జయశ్రీ, నలక్ష్మి, వెంకట లక్ష్మమ్మ, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తున్న ప్రభుత్వం

### జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్




రాయచోటి, జనవరి03,ప్రభాత వార్త :

పేద ప్రజల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తోందని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తెలిపారు. బుధవారం కాకానాడ నుండి రాష్ట్ర వ్యాప్తంగా జనవరి1 నుండి పెంచిన ఫించన్ల లబ్దిని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి బటన్ నొక్కి వర్చువల్ విధానంలో లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లాలోని 3210 మందికి కొత్తగా పింఛన్లు 188272 మందికి రూ.2470 నుండి రూ౹3000 పెంపుదలతో మొత్తంగా 226790 మందికి రూ.67.31 కోట్ల లబ్ది చేకూరింది. కాయచోటిలోని కలక్టరేట్ స్పదనా హాల్లో ఏర్పాటు చేసిన సమా వేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్‌అహ్మద్ ఖాన్ మున్సిఫల్ ఛైర్మెన్ ఫయాజ్ భాషలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి సత్యనారాయణ, పించన్ల ఏపీడీ గంగాధర్ గౌడ్, డిఆర్డిఏ సిబ్బంది, లబ్దిదారులు పాల్గొన్నారు.

## సమ్మెను విరమించుకోకపోతే

# శాఖాపరమైన చర్యలు తప్పవు

### కలెక్టర్ విజయ్‌రామరాజు





కడప జనవరి 3, ప్రభాతవార్త

సమ్మె బాటలో ఉన్న అంగన్వాడీ సిబ్బంది.. ఈ నెల 5వ తేదీ లోపు తిరిగి విధుల్లో చేరాలని... సమ్మె విరమించని యెడల ప్రభుత్వ నిబంధనల మేరకు శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ స్పందన హాలులో.. అంగన్వాడీ సిబ్బంది సమ్మె విరమణ కోరుతూ.. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పథకాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. జేసీ జి.గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్ లతో కలిసి ఆర్డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, సిహెచ్ వోలు, ఎంఎస్ఓలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అంగన్వాడీ సిబ్బంది చేపడుతున్న సమ్మె కారణంగా.. ఆయా కేంద్రాల పరిధిలో బాలింతలు, గర్భవతులు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణ, పోషణ వంటి ప్రయోజనాలకు ఆటంకం కలుగుతోం దన్నారు. ప్రభుత్వం కూడా వారి డిమాండ్లను చాలావరకు నెరవేర్చేందుకు ఒప్పుకోవడం జరిగిందని తెలియజేస్తూ.. సమాజ శ్రేయస్సు కోసం, చిన్నారులు, బాలింతలు, గర్భవతులు ఆరోగ్యం, పోషణ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మానవతా దృక్పథంతో సమ్మె విరమించేలా నచ్చజెప్పా లని సంబందిత అధికారులకు జిల్లా కలెక్టర్ మరోమారు తెలియజేసారు. ఈ నెల 5వ తేదీలోపు సమ్మెను విరమించి విధుల్లో తిరిగి చేరాలని కోరు తూ.. ప్రభుత్వం తరపున ఇప్పటికే పత్రికా ప్రకటనను కూడా విడుదల చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఒకవేళ సమ్మె విరమించని యెడల ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి శాఖా పరమైన చర్యలు తీసు కోవడం జరుగుతుందన్నారు. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం చేపట్టిన సంక్షేమ పథకాల కార్యక్రమాలను సమర్థవం తంగా నిర్వహించేందుకు తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి 8వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్న పెంచిన వైయస్సార్ పెన్షన్ కానుక నగదు పంపిణీ, జనవరి 23 ప్రారంభించే వైయస్సార్ ఆసరా రుణమాఫీ నాలుగో విడత పంపిణీ, ఫిబ్రవరి 5న వైయస్సార్ చేయూత ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలకు లబ్ధి పంపిణీ మొదలైన సంక్షేమ పథకాల ఫలాల పంపిణీ ఏర్పాట్లతో పాటు.. ఈ నెల 19న విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరిగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహావిష్కరణ", ఎన్నికలకు సన్నద్ధతపై సబంధించి తదితర కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడానికి తీసుకోవాల్సిన చర్యలు, చేయవలసిన ముందస్తు ఏర్పాట్లపై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మండల స్పెషల్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రెండవ విడత ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్రమాన్ని ప్రతివారం ప్రణాళికా బద్ధంగా పూర్తి చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఫిబ్రవరి 18వ తేదీలోపు అన్ని పోలింగ్ స్టేషన్లలో అవసరమైన వసతులను సమ కూర్చా లన్నారు. "అడుదాం ఆంధ్రా" నిర్వహణపై సి.హెచ్.ఓ.లు, ఎం ఎస్‌ఓలు, మున్సిపల్ కమిషనర్లు ఎంపిడివోలు, ప్రత్యేక దృష్టి సారించా లన్నారు. ఈ రెండు నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్య క్రమాలను గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు విజయవంతం చేసే అంశాలపై అధికారులు నిబద్ధతతో పని చేయాలని, ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ప్రణాళిక ప్రకారం సంపూర్తి చేయాలన్నారు. సమావేశంలో కడప, జమ్మలమడుగు, బద్వేలు ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాసులు, వెంకటరమణ, జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, డీపీవో ప్రభాకర్ రెడ్డి, డిఆర్డీఏ, డ్వామా పిడి లు ఆనంద్ నాయక్, సురేష్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ, మండల స్పెషల్ అధికారులు, ఎంపీ డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## దేశం గూటికి మాజీ ఎమ్మెల్యే, ఎంఎల్‌సీ

### చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరిన గడికోట ద్వారకనాథరెడ్డి, సి. రామచంద్రయ్య



ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి



ద్వారకనాథరెడ్డిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న చంద్రబాబు



మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి

కడప,జనవరి03,ప్రభాత వార్త బ్యూరో:

లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారాకానాథ రెడ్డి ఎమ్మెల్సీ సి రామ చంద్రయ్య తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో బుధవారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో ఇరువురు పార్టీలో చేరా రు. చంద్రబాబు నాయుడు పార్టీ కండువా కప్పి ఇద్దరిని పార్టీలోనికి ఆహ్వానిం చారు. లక్కిరెడ్డిపల్లె నియోజకవర్గంలో ద్వారాకానాథరెడ్డి 1994 -99 మధ్య కా లంలో తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయన తండ్రి రామ సుబ్బా రెడ్డి కూడా గతంలో లక్కిరెడ్డిపల్లె ఎమ్మెల్యేగా పని చేశారు. 1999లో ఆ పార్టీ టిక్కెట్టు దక్కకపోవడంతో ద్వారకా నాథరెడ్డి తెలుగు దేశం పార్టీ నుండి బయటికి వచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కడప ఆర్టీసీ జోనల్ ఛైర్మెన్ గా పని చేశారు. తరువాత వైయస్ జగన్‌మహన్ రెడ్డి స్థాపించిన వైసిపి పార్టీలో చేరారు. అప్పటి నుండి ఆ పార్టీలో క్రియాశీలకంగా పని చేసినప్పటికీ ఎటువంటి పదవి దక్కకపోవడంతో పాటు తగిన ప్రాధాన్యత ఇవ్వ లేదని కొంత కాలంగా ఆపార్టీకి దూరంగా ఉన్నారు. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్యమైన నేతల ద్వారా లోకేశ్ బాబు, చంద్రబాబులను కలసి ఆ పార్టీలో చేరేందుకు చేసిన ప్రయత్నాలు పలించడంతో పాతికేళ్ల తరువాత తిరిగి తెలుగు దేశం గూటికి చేరారు. అదేవిధంగా వైసిపి పార్టీకి చెందిన సి రామచంద్రయ్య కూడా ఈయనతో పాటే సొంత గూటికి చేరారు. ఆయన కూడా తెలుగు దేశం పార్టీలో మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా పలు కీలక పదవుల్లో పని చేశారు. ఎవరూ ఊహించని విధంగా ఇపుడు ఆయన టిడిపిలో చేరడం రాజకీయ వర్గాల్లో చర్చ నీయాంశమైంది. కార్యక్రమంలో ద్వారకానాథకోడ్డి సోదరుడు, ప్రముఖ పారిశ్రామిక వేత్త సురేంద్రనాథరెడ్డి, పొలిట్‌భ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి, ప్రసాద్‌బాబు పాల్గొన్నారు.

## మోసాలు చేయాలన్నదే చంద్రబాబు నైజం

### ఎంపి నందిగం సురేష్, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, ఆలీ

రైల్వేకోడూరు రూరల్, జనవరి 3 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మోసాలతోనే గద్దెనెక్కాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని సామాజిక సాధికారిక యాత్రలో బాపట్ల ఎంపి నందిగం సురేష్, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, ఎపి ఫిల్మ్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ ఆలీలు అన్నారు. బుధవారం సాయంత్రం రైల్వేకోడూరు పట్టణంలోని టోల్‌గేటు వద్ద ప్రధాన రహదారి సామాజిక సాధికారిక బస్సు యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి నందిగం సురేష్, కడప మేయర్ సురేష్, స్కిల్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి, ఎమ్మెల్సి రమేష్‌యాదవ్‌తో పాటు ప్రముఖులు పంజం సుకుమార్‌రెడ్డి, కొల్లం గంగిరెడ్డి, రామిరెడ్డి ధ్వజారెడ్డి, తోట శివసాయిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వర్గాలకు అత్యున్నత ప్రాధాన్యత కల్పించిన ఏకైక నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. రాష్ట్రంలో ప్రతిఒక్క కుటుంబానికి మంచి చేయాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సేవ అమోఘమన్నారు. ముఖ్యంగా రైల్వే కోడూరు మండలంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంలో దాదాపు 5 మండలాల ప్రజలు రైల్వేకోడూరు పట్టణానికి విచ్చేశారు. అదేవిధంగా ముఖ్యంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి చేపడుతున్న సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్ని విషయాలను విషదీకరించారు. ఎంపి మిథున్‌రెడ్డి, వైసిపి రథసారథుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశామని, ముఖ్యంగా పుల్లంపేట యువ నాయకులు కొల్లం గంగిరెడ్డి, రైల్వేకోడూరు వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయిలు, ఓబులవారిపల్లె మండలం రాష్ట్ర నాయకులు వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి జనాభా సేకరణలో అద్భుతంగా పనిచేసిన ఘతన వారు దక్కించుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, ముఖ్యంగా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయడంలో రైల్వేకోడూరు ఎస్‌ఐలు డాక్టర్ నాయక్, వెంకటేశ్వర్లు నిరంతరం శ్రమించి ఎట్టకేలకు ట్రాఫిక్‌ను కొంతవరకు నియంత్రించడంలో వారు చేసిన కృషి అద్భుతమన్నారు. రైల్వేకోడూరు ఉప మండలాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి 2 రోజులుగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ధ్వజారెడ్డి పడిన శ్రమ అమోఘమని పాల్గొన్న ప్రజలు ధ్వజారెడ్డిని ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, గోపి, దార్ల చంద్రశేఖర్, యజ్ఞం చంద్రశేఖర్, శ్రీరాం వినోద్, ఎంపిటిసి జనార్దన్‌రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులును ఆయన అభిమానులు ఘనంగా పూలమాలలతో సన్మానించారు.

## నవరత్నాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రిదే

ఒంటిమిట జనవరి3 ప్రభాతవార్త



నవరత్నాలను ఆమలు చేసిన ఘనతా ముఖ్యమంత్రి జగన్‌మెహన్‌రెడ్డి దని రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి తెలిపారు. బుధవారం మం డలంలోని ఎంపిడిఓ కార్యలయంలో కొత్త పెన్షన్ దారులతో సమావేశం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన నవరత్నా లను తూచా తప్పకుండా ఆమలు చేసిన ఘనతా ముఖ్యమంత్రిదన్నారు.ఎన్నికల్లో 3000 రూపాయలు పింఛను ఇస్తామని చెప్పి ఆమలు చేయడం జరిగిందన్నారు. ఆలాగే రాజంపేట నియజకవర్గంలో గత రెండు పర్యాయాలుగా నన్ను ఎమ్మెల్యే గా ఆశీర్వదించారని మల్లి ఆశీర్వదించాలని తప్పులు ఒప్పులు ఏవైనా జరిగి ఉంటే క్షమించాలని ఆయన ఆన్నారు.తప్పకుండా నియెజకవర్గ వ్యాప్తంగా ఆన్ని సమస్యలు పరిష్కరించేందుకు తనవంతు కృషి చేశారన్నారు.మంచి ఎమ్మెల్యేను ఎన్నుకోవడం వలన రాజ ంపేట మరింత ఆభివృద్ధి చెందుతుందని ఆయన తెలి పారు. రానున్న రోజుల్లో మరింతగా సేవ చేసేందుకు ఆశీర్వదించా లని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఆద్యక్షుడుగడ్డంజనార్ధన్‌రెడ్డి, రాష్ట్ర డైరక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి,మండల కన్వీనర్ గజ్జల శ్రీనువాసులరెడ్డి,మండల ఆదికారులు, ప్రజాప్రతినిదులు పెన్షన్‌దారులు పాల్గోన్నారు.

## స్థానిక సమస్యలు మండల స్థాయిలోనే పరిష్కారం

### స్పందన కార్యక్రమంలో కలెక్టర్



దువ్వూరు, జనవరి 3, ప్రభాతవార్త

స్థానిక సమస్యలు మండల స్థాయిలోనే పరిష్కారం చేయాలని అక్కడ కాని సమస్యలు జిల్లా స్థాయి అధికారులు చొరవ తీసుకొని పరిష్కరించాలని కలెక్టర్ విజయరామరాజు అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జగనన్నకు చెబుదాం మండల స్థాయి స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలోని సమస్యలు మండల స్థాయిలోనే అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలన్నారు. ముందుగా కలెక్టర్ మాట్లాడుతూ కేసీ కెనాల్‌కు ఈ ఏడాది వర్షాలు లేకపోవడంతో ఆరుతడి పంటలకు నీరు ఇచ్చామన్నారు. సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపా లని పేర్కొన్నారు. అధికారులందరూ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. నీలాపురంలోని సుగాలితాండాకు జాతీయ ఎస్టీ కమిషన్ నిధులను వినియోగంచుకోవాలని తెలిపారు మండలంలోని వివిధ సచివాలయాల పనితీరును వివరించారు. మండలంలోని ఎడమడక, ఎర్రబల్లె, కానగూడూరు చిన్నసింగనపల్లె సచివాలయాల్లో ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వాటి పట్ల అధికారులు స్పందించాలన్నారు. అలాగే కృష్ణంపల్లె, గుడిపాడు గ్రామాల్లో వాలంటీర్లు సక్రమంగా పని చేయడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని తెలుసుకోవాలన్నారు. గుడిపాడు గ్రామంలో పంచాయతీ కార్యదర్శి లేకపోవ డంతో అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోతున్నాయని తెలపగా పంచాయతీ కార్య దర్శిగా ఆ గ్రామానికి ఎవరూ రావడం లేదని ఇటీవల 5మంది వచ్చి వెళ్లా రన్నా రు. అందువల్ల గ్రామస్థులు సమిష్టిగా ముందుకు వస్తే పంచాయతీ కార్య దర్శు లను నియమిస్తామన్నారు. ఆడుదాం ఆంధ్ర, జగనన్న ఆరోగ్యరక్ష, ఆసరా చేయూ త, పెన్షన్ పంపిణీపై అధికారులు ప్రజలకు వివరించాలన్నారు. ప్రజల సమస్య లకు వేగవంతమైన పరిష్కారం అయ్యేలా ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అర్హత గల వారు ప్రభుత్వ పథకాల కోసం సచివా లయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారని దీనివల్ల జిల్లా స్థాయి అధికారులు ఇక్కడికి వచ్చి ప్రజల సమస్యలు తెలిపి వినియో గించుకోవాలన్నారు. కార్యక్రమంలో జేసీ గణేష్‌కుమార్, ఆర్డీవో శ్రీని వాసులు, రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు తిరుపాల్‌రెడ్డి, నియోజ.కవర్గ సమన్వయకర్త నాగిరెడ్డి, ఎంపీపీ జయచంద్రారెడ్డి, జడ్పీటీసీ కృష్ణయ్య, సర్పంచ్ చెంద్రాయుడు, తహసీల్దారు రమాకుమారి, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.


## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి ... 4లో


### జగన్ పాలనలో

## బడుగు, బలహీనవర్గాలకు పెద్దపీట

### గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడి



చిన్నమండెం, జనవరి 3(ప్రభాతవార్త):

జగన్ పాలనలో బడుగు బలహీనవర్గాలకు, పేదలకు పెద్దపీట వేయడం జరిగిందని వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం చిన్నమండెం మండలం కొత్తపల్లె గ్రామంలో ఉదయం 6 గంటలకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాథరెడ్డితో కలిసి శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. గ్రామంలోని శ్రీనివాసపురం, గరుగుపల్లె, పాతవట్టంవాండ్లపల్లె, కొత్తవట్టంవాండ్లపల్లె, చెరువు ముందర కురవ పల్లి, దిన్నెమీదపల్లె, రోడ్డులో కురవపల్లి, కొత్తపల్లి, మాలపల్లి, హరిజన వాడ, నేరెళ్లవంక, బంగారువాండ్లపల్లెలలో గడప గడపనూ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సంద ర్శిస్తూ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చొరవ చూపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఏ ప్రభు త్వం చేయని విధంగా అన్నింటిలో బీసీలకు ప్రభుత్వం పెద్ద పీట వేసింద న్నారు. బీసీ లంటే బ్యాక్‌వర్డ్ కాదు బ్యాక్ బోన్ అని ప్రభుత్వం నిరూపించిం దన్నారు.

కొత్తపల్లె పంచాయతీలో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 12 గంటలపాటు ఏకధాటిగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి ప్రజల నుంచి అపూర్వ ఆదరణ అందగా ఇన్ని సంక్షేమ పథకాలను ఏ ప్రనభుత్వంలో చూడలేదని కొనియాడారు. కార్య క్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ భూంసాని అంజలి, ఎంపీటీసీ శ్యామ్, మాజీ సర్పంచ్ చక్రపాణిరెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, సర్పం చులు లోకేశ్వరరెడ్డి, ముసల్‌రెడ్డి, కళ్లు రమణ, ఎంపీటీసీలు ఏజాస్ ఆలీఖాన్, వెంకటప్పనాయుడు, రమణ, ఉపసర్పంచ్ పెద్దరెడ్డప్ప, మాజీ సర్పంచ్ అమ్మాజీ, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## సచివాలయం, రైతు భరోసా కేంద్ర నూతన భవనాలు ప్రారంభించిన శ్రీకాంత్‌రెడ్డి

చిన్నమండెం, జనవరి 3(ప్రభాతవార్త):

సచివాలయాల వ్యవస్థ ద్వారా ప్రజలకు మరింత చేరువగా పారదర్శకంగా పాలన అందుతోందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం చిన్నమండెం మండలం కొత్తపల్లె గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాల నూతన భవనాల ప్రారంభంలో జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాథరెడ్డితో కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సచివాలయాలు రాష్ట్రాభివృద్ధికి ప్రమాణీకాలుగా నిలిచాయన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సచివా లయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌లను ప్రభుత్వం నిర్మిస్తోం ద న్నారు. రైతులు, పేదల సంతోషమే లక్ష్యం గా జగన్ ప్రభుత్వం పనిచేస్తోం దన్నారు.



జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాథరెడ్డి మాట్లా డుతూ ప్రజల చెంతకే సీఎం జగన్ పాలనను అందిస్తు న్నారన్నారు. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాథరెడ్డిలకు సర్పంచ్ భూంసాని అంజలి, లక్ష్మీరెడ్డి, ఎంపీటీసీ శ్యామ్, మాజీ సర్పంచ్ చక్రపాణిరెడ్డి, కురబ కార్పొరేషన్ డైరెక్టర్ రమణకు ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు.

## డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం

ఖాజీపేట జనవరి 3, ప్రభాతవార్త



కడప పోస్టల్ సూపరింటెంట్ ఆదేశాల మేరకు ఖాజీపేట సబ్ పోస్ట్ ఆఫీస్ నందు బుధవారం నాడు డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించురు. ఈ కార్యక్రమం కడప జిల్లా నార్త్ ఏఎస్పీ రెడ్డి భాష ఆధ్వర్యంలో నిర్వహిం చగా ఖాజీపేట మండల తహశీల్దార్ ఉదయ భారతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా తహశీల్దార్ ఉదయభారతి మాట్లాడుతూ పోస్టల్ సిబ్బంది అందరూ ప్రజలతో మమేకం అవ్వాలని,పోస్టల్ లోని అనేక సేవలు ఉత్తరాలలే కాకుండా, ఇన్సూరెన్సులు,గ్రామీణ తపాలా జీవిత బీమా,పోస్టల్ బ్యాంకు సేవలు కూడా ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. పోస్టల్లో ఆధార్ సేవలు పాస్పోర్ట్ సేవలు అనేకం ఉన్నాయని కొనియాడారు. కార్యక్రమంలో ఏఎస్పీ రెడ్డి భాష, ఇండియా పోస్ట్ మేనేజర్ శ్రీనిధి,పి ఎల్ఐ డెవలప్మెంట్ ఆఫీసర్ మునాఫ్, పోస్టుమాస్టర్లు హరినాథ్,సుదర్శన్ రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి,క్రాంతి కుమార్,పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం బస్టాండ్ కూడలిలో ర్యాలీ నిర్వహించారు.

## బాబు వస్తేనే ఆంధ్రప్రదేశ్ కు భవిషత్తు

ఖాజీపేట జనవరి 3, ప్రభాతవార్త



బుధవారం సాయంత్రం ఖాజీపేట మండలం పత్తూరు పంచాయతీలోని దాయంఖాన్ పల్లె గ్రామంలో బాబు షూరిటీ భవిషత్తు గ్యారంటీ కార్యక్రమంలో టీడీపీ మైదుకూరు నియోజకవర్గ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి మహిళలు,రైతులు,ప్రజలను కలసి బాబు ప్రకటించిన మేనిఫెస్టో లోని పథకాల గురించి వివరించారు.ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు,మహిళలకు జిల్లా లో ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం,చదువుకునే పిల్లలకు ఒక్కరికీ 15 వేలు, నిరుద్యోగ భృతి 3 వేలు.మహిళలకు నెలకు 15 వందలు తదితర పథకాలను ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు లక్ష్మిరెడ్డి, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పుట్టా ప్రభాకర్ మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక మైనారిటీ సెల్ కార్యదర్శి సిద్దారం ఖధిరుల్లా, టీడీపీ రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి ఫరూక్,హబీబ్,తుట్టే రాము యాదవ్, గోవిందు సుబ్బయ్య.త్రిపురవరం హరినాథ్ రెడ్డి,పల్లె గంగాధర్,పత్తూరు ఉప సర్పంచ్ రమణ,జానకి రామ్ తదితర తెదేపా నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుంటి మల్లారెడ్డి కాలనీని ప్రారంభించిన ఎమ్మెల్యే

మైదుకూరు రూరల్,జనవరి 03,ప్రభాతవార్త:



కడప జిల్లా మైదుకూరు మండలం గంజికుంట పంచాయతి ఉత్సలవరం గ్రామంలో కుంటి మల్లారెడ్డి కాలనీని ప్రారంభించిన మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామి రెడ్డి, ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వ్యవసాయ సలహా దారులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి,సమన్వయ కర్త శెట్టిపల్లి నాగిరెడ్డి, గంజికుంట పంచాయతీ మాజీ సర్పంచ్ లెక్కల శివ ప్రసాద్,కుంటి మల్లారెడ్డి సేవ సంఘం జాతీయ అధ్యక్షులు కత్తి వెంకట సుబ్బారెడ్డి కుంటి మల్లారెడ్డి సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమానికి జయప్రదం చేశారు.

## అండగా నిలిచిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

### ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి

మైదుకూరు జనవరి 3,ప్రభాత వార్త :



పార్టీలు,కులమతాలు, ప్రాంతాలకు అతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాలు అందజేసి అండగా నిలిచిన వైయస్సార్ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ప్రజలరు పిలుపునిచ్చారు, బుధవారం మైదుకూరు పట్టణ పరిధిలోని 14,15వ వార్డులలో పెరిగిన పెంచన్ పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ ప్రజల కష్టనష్టాలను స్వయంగా తెలుసు కోని జగన్మోహన్ రెడ్డి, అధికా రంలోకి రాగానే సంక్షేమం,అభివృద్ధికి ప్రాదాన్యత ఇచ్చి పరిపాలన కొనసాగిస్తు న్నారన్నారు, యస్సి, యస్టి, బిసి, మైనారిటీలకు ఈనెలలో 18వేల 5వందల రూపాయలు వారి అకౌంటులలో వస్తున్నారన్నారు, ఆసరా క్రింద ఒక మైదు కూరు నియోజకవర్గానికి సంబంధించి 56వేల మందికి ఆసరా డబ్బులు పడుతున్నా యని గుర్తుచేశారు. 45వేల మందికి 3వేల రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారు. ఫీజు రియింబర్సుమెంటు,విద్యాదీవెన అందిస్తున్నట్లు తెలిపారు, చంద్రబాబు హయాంలో ఎక్కడైన ఒక ఇంటి స్థలమైన ఇచ్చారా అని అడిగారు, అదే వైసిపి ప్రభుత్వంలో 33లక్షల మందికి ఇండ్లు ఇచ్చా మన్నారు, సిసిరోడ్లు, బి,టి రోడ్లు, డ్రైనేజీ కాల్వలు నిర్మించామన్నారు. 19కోట్లతో కడప రోడ్డు వెడల్పు చెస్తున్నా మన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మెన్ అన్నపురెడ్డి శ్రీమన్నారాయణరెడ్డి, మహిళా అధ్యక్షురాలు కిరణ్మయి, శ్రీనివాసులు, లక్షుమయ్య, షరీఫ్, భరత్ రెడ్డి, పాల్గోన్నారు.

## వైసీపీ మండల యువజన అధ్యక్షునిగా సింధు

ముద్దనూరు, జనవరి 3, ప్రభాతవార్త



ముద్దనూరు వైసీపీ మండల యువజన అధ్యక్షునిగా ఉప్పలూరు గ్రామానికి చెందిన ఓటూరు సింధు ను బుధవారం నాడు నియమిస్తూ పార్టీ అధిష్టాణ వర్గం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సంధర్బంగా ఓటూరు సింధు మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం, విశ్వాసంతో పార్టీ పదవిని అప్పగించిన వైసీపీ అతిరధ మహారధులకు, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి, పార్టీ జిల్లా అధ్యక్షులు సురేష్‌బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని, పార్టీ అభివృద్ధి కోసం జగనన్న ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముద్దనూరు మండలంలోని అందరి సహకారంతో వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

## ప్రధాన రహదారిపై మురుగునీరు పట్టించుకోని అధికారులు



ముద్దనూరు, జనవరి 3, ప్రభాతవార్త

ముద్దనూరు-పులివెందుల ప్రధాన రహదారిపై పోలీస్‌స్టేషన్ సమీపంలో గల ముత్తూట్ ఫైనాన్స్ భవణం నుండి మురుగునీరు నిత్యం ప్రధాన రహదారిపై వస్తూ అటుగా పోతున్న ప్రజలపై వాహనాలు వెల్లినప్పుడు మీద పడుతుండటంతో తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నామని ప్రజలు వాపోతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదుచేసిన తాత్కాలిక పరిష్కారం చూపి చేతులు దులుపుకుంటున్నారే కానీ, శాశ్వత పరిష్కారం చూపడం లేదని, ఇప్పటికైన ఈ సమస్యను శాశ్వితంగా పరిష్కరించాలని ప్రజలు సంబంధిత అధికారులను కోరారు.

## ప్రచారంలో మౌనికారెడ్డి

ప్రొద్దుటూరు, జనవరి 3, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని లింగాపురంలో ప్రొద్దుటూరు టిడిపి ఇంచార్జ్ జివి ప్రవీణ్‌కుమార్ రెడ్డి సతీమణి మౌనికారెడ్డి, సోదరి హరితా రెడ్డి బాబుష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తూ కరపత్రాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు ఇవి సుధా కర్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ బండిభాస్కర్‌రెడ్డి, బొగ్గుల సుబ్బారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, ధనిరెడ్డి విశ్వనాధరెడ్డి, విజయ్‌కుమార్ రెడ్డి, సురేంద్రారెడ్డి, కానపల్లె దేవేంద్రారెడ్డి, కానపల్లె బాలిరెడ్డి, నరసింహులు, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, 6వ వార్డ్ మాజీ కౌన్సిలర్ భాగ్యమ్మ, కొత్తపేట నరసింహారెడ్డి, పట్నం మాబాష, గగ్గుటూరి గౌస్ మొహీద్దీన్, నందమూరి షరీఫ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జై భారత్ నేషనల్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా వసుపుల సుబ్బరాయుడు

ప్రొద్దుటూరు, జనవరి 3, ప్రభాతవార్త



ప్రొద్దుటూరుకు చెందిన స్వఛ్చంద సంస్థ సేవాసంస్థ నిర్వాహకుడు పశువుల సుబ్బ రాయుడును జై భారత్ నేషనల్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు వివి లక్ష్మినారాయణ ఉత్త ర్వులు జారీ చేశారు. తనపై నమ్మ కంతో జై భారత్ నేషనల్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు వివి లక్ష్మినారాయణకు సహకరించిన నేతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పసుపుల సుబ్బరాయుడు ప్రకటనలో తెలిపారు. తన బాధ్యతను సక్రమంగా నిర్వహించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సంధర్భంగా తెలిపారు.

ఏపీఎన్జీవో క్యాలెండరును ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

కడప కార్పొరేషన్, జనవరి 3, ప్రభాతవార్త: ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రూపొందించిన 2024 ఏడాది నూతన క్యాలెండరును కడప కలెక్టర్ విజయరామరాజు విడుదల చేశారు. బుధవారం కడప కలెక్టర్‌ను ఏపీ ఎన్జీవో అసోసియేషన్ కడప అధ్యక్షులు బి.శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి రవికుమార్‌లు కలిశారు. ఏపీ ఎన్జీవో కడప సిటీ యూనియన్ టేబుల్ క్యాలెండరు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తిమ్మారెడ్డి, నిత్యపూజయ్య, శ్రీనివాసులు, రాజశేఖర్, వాసన్, నాగార్జున, సిటీ నాయకులు చిన్నయ్య, సైలేశ్వర్‌రెడ్డి, రాజు, పద్మనాభం, మోహన్‌రెడ్డి, కాటమయ్య పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన మేయర్ సురేష్‌బాబు

కడప కార్పొరేషన్, జనవరి 3, ప్రభాతవార్త



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి వభాగం రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండరును కడప నగర మేయర్ కె.సురేష్‌బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు విద్యార్థి విభాగం పసుపులేటి సాయిదత్త మాట్లా డు తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. జగనన్న వసతి దీవెన, విద్యా దీవెన వంటి కార్య క్రమాలు అమలు అవుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్య దర్శి విద్యార్థి విభాగం రామలక్ష్మణ్, కడప నగర అధ్యక్షులు విద్యార్థి విభాగం సందీప్, విద్యార్థి విభాగం మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో పలువురు వైసీపీలో చేరిక

ప్రొద్దుటూరు, జనవరి 3, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 6వ వార్డులో ఎమ్మార్పీఎస్ నాయకులు గడ్డం నరసింహులుతో పాటు ఆయన అనుచరులు ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్‌రెడ్డి చేతులమీదుగా బుధవారం వైసీపీ తీర్థం పుచ్చు కున్నారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ ముందుగా గడ్డం నరసింహులు ఆధ్వర్యంలో వైసీపీలో చేరుతున్న పలువురికి ఆయన సాదారంగా పార్టీలోకి స్వాగతించారు. గతంలో బిజెపి ఆరవ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్ధిగా గడ్డం నరసింహులు పోటీ చేశారని, ఆయన నాయకత్వంలో పలువురు వైసీపీలో చేరడం సంతోషకరమన్నారు. నేటి నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులుగా గుర్తించి పార్టీలో ఆయనకు తగిన గుర్తింపును కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయల సీమ పోలీస్‌కంప్లైంట్ అథారిటి సభ్యులు కాకర్ల నాగేశారెడ్డి, కౌన్సిలర్లు వరికూటి ఓబుల్‌రెడ్డి, వైజయంతి, కమాల్‌బాష, ఆరో వార్డు వైసిపి ఇంచార్జ్ సురేష్, కో ఆప్షన్ సభ్యులు మల్లికార్జునయాదవ్, జిల్లా తొగటవీరక్షత్రియ సేవాసంఘం అధ్యక్షులు బండారు సూర్యనారాయణ, ఎద్దుల రాయపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటీషు పాలనను తలపిస్తున్న జగన్ అరాచక పాలన

### మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు, జనవరి 3, ప్రభాతవార్త



రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వ పాలన బ్రిటీష్ పాలనను తలపిస్తోందని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బాబుష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో బాగంగా మున్సిపాల్టీ పరిధిలోని 26వ వార్డు వసంతపేట చర్చి, సాయిబాబా కొట్టాలు, ఆణాబంక్ వీధులలో తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మేనిఫెస్టోను ఆయన ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, తేదేపా కడప పార్లమెంట్ సెక్రటరీ సిద్ధారెడ్డి, నాగమునిరెడ్డి, స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య, తలారి రమేష్, నందం రామయ్య, బద్వేలి రవీం ద్రారెడ్డి, చిన్న సుబ్బరాయుడు, సాయిబాబ కొట్టాల శ్రీను, కుమార్, చలమయ్య, సుందరయ్య, గోవర్ధన్, హరికృష్ణ, రామచంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్‌లు వద్ది బాలుడు, ఎర్రన్న,పాములేటి నరసింహులు, సోమా బాలయ్య, చీమల రాజ శేఖర్‌రెడ్డి, వద్ది ఓబులేసు పాల్గొన్నారు.

## గర్భిణీకి రక్తదానం

ప్రొద్దుటూరు, జనవరి 3, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలోని సాయిశాంత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పులివెందుల పట్టణానికి చెందిన 29సంవత్సరాల మహబూబ్ బీ అనే గర్భిణీ మహిళా కాన్పు కోసం డాక్టర్ శారద సూచనల మేరకు ఏబీ పాజిటివ్ రక్తం కావలసి ఉండగా ఆమె భర్త సురేంద్ర పట్టణంలోని ఆదరణ స్వఛ్చంద సేవాసంస్థ అధ్యక్షుడు సత్యనారాయణను సంప్రదించగా ఆయన విజ్ఞప్తి మేరకు కమాల్ బాష అనే వ్యక్తి రక్తదానం చేశారు. సంస్థ అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ ఇప్పటికి 10సార్లు రక్తదానం చేసిన కమాల్‌బాషకు ధన్యవాదాలు తెలిపారు.

## భూ యాజమాన్య హక్కు చట్టం 2023ను రద్దు చేయాలి

ప్రొద్దుటూరు, జనవరి 3, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భూ యాజమాన్య హక్కు చట్టం 2023ను రద్దు చేయాలంటూ ప్రొద్దుటూరులో బుధవారం మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, కమలాపురం అడ్వకేట్స్ బార్ అసోసియేషన్లు సంయుక్తంగా రాస్తారోకో చేశారు. ఈ రాస్తారోకోలో పెద్దఎత్తున అడ్వకేట్స్ నినాదాలు చేస్తూ శివాలయం సర్కిల్‌లో మానవహారంగా ఏర్పడి ట్రాఫిక్ స్థంబింపచేశారు. పలువురు అడ్వకేట్స్ మాట్లాడుతూ ఏపీ రాష్ట్ర భూ యాజమాన్య హక్కుచట్టం 2023 గురించి వివరించారు. ఈ చట్టం వల్ల న్యాయవ్యవస్థ రాజకీయ నాయకుల చేతుల్లోకి వెళు తోందని, దీని వల్ల ప్రజలు ఎంతో నష్టపోతారని తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాదులు గొర్రె శ్రీనివాసులు, ఈవి సుధాకర్‌రెడ్డి, జెకె చారి, మల్లెల లక్ష్మి ప్రసన్న, కొండారెడ్డి, ప్రసాద్, సివి సురేష్, సివి జయలక్ష్మి, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు శుభ పరిణామం

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 3, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూహక్కుల చట్టం "సొమ్మొకడిది సోకొక్కడిది" అన్న చందంగా మారి రాష్ట్ర ప్రజలకు దిన దిన గండంగా మారి మానసిక ఒత్తిడికి గురి చేస్తుందని, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తీసుకువచ్చిన "ఏపీ ల్యాండ్ టైటిల్ యాక్ట్ భూహక్కుల చట్టం 2022" ప్రజల పాలిట శాపంగా మారుతుందని ఆంధ్రప్రదేశ్‌లోని యావత్ ప్రజానీకం, రైతాంగం, బహిరంగంగా వ్యతిరేకించడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు, ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా ఆలిండియా లాయర్స్ యూనియన్, బార్ కౌన్సిల్ కర్నూల్ బార్ అసోసియేషన్ వేసిన పిల్స్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరగడం ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులపై ఏపీ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ ఫిబ్రవరి 1వ తేదికి వాయిదా వేయడం రాష్ట్ర ప్రజానీకానికి తాత్కాలికంగా ఉపశమనం కలిగించిందని రాయలసీమ పరిరక్షణ సంఘం కన్వీనర్ ములపాకు ప్రతాప్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## 9వ రోజు పంగనామాలతో వినూత్న నిరసన

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 3, ప్రభాతవార్త



మున్సిపల్ ఉద్యోగ కార్మికులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మె 9వ రోజులో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) ప్రొద్దుటూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిన్నటి దినం మంత్రుల బృదంతో జరిగిన చర్చలు విఫలమైనందును జగనన్నా కార్మికులకు ఇచ్చిన హామీలు గోవిందా గోవిందా అంటూ బుధవారం పంగనామాలతో వినూత్న నిరసన చేపట్టారు. ఈ సంధర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు విజయ్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమ్మె, ఆందోళనలు దీర్ఘ కాలం కొనసాగడానికి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిదే బాధ్యతని, న్యాయ సమ్మతమైన సమస్యలను అంగీకరించి సమ్మెకు ముగింపు పలకాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయకుండా మొండికేస్తున్న ప్రభుత్వం పేదలకు ఇచ్చే సంక్షేమ పథకాలు మున్సిపాలిటీ తదితర కార్మికులను రద్దు చేయడం శోచనీయమన్నారు. ఇప్పటికైన ముఖ్యమంత్రి మౌనం వీడి, ప్రత్యక్షంగా జోక్యం చేసుకొని కార్మిక డిమాండ్లను అంగీకరించి సమ్మె పరిష్కరించాలని లేని పక్షంలో కార్మికులు చేస్తున్న సమ్మె ఆందోళనలకు ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు మద్దతు పలకాలని, రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని విజ్ఞప్తిచేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కోశాధికారి రాఘవ, సహాయ కార్యదర్శులు రవికుమార్, వై.మోహన్, ఉపాధ్యక్షులు గుర్రమ్మ,రమాదేవి, ప్రమీళమ్మ, సీతమ్మ, అన్నపూర్ణ, శాంతి, జాకోబు, ఓబయ్య, శ్రీకాంత్, లంక రవి పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే వరదను కలిసిన నాగరాజు

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 3, ప్రభాతవార్త



మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిని బుధవారం గత ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీచేసిన కమ్మూరు నాగరాజు మర్యాద పూర్వ కంగా కలిశారు. స్థానిక ఆణా బంకు వీధిలో బాబుష్యూరిటి భవిశ్య త్తుకు గ్యారెంటీ కార్యక్రమం లో తిరుగు తున్న పెద్దాయనను కమ్మూరు నాగరాజు కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో అనంతపురం పార్లమెంట్ స్థానానికి పోటీ చేసేందుకు తెలుగుదేశం పార్టీ టికెట్ రేసులో ఉన్నట్లు పెద్దాయనకు కమ్మూరు నాగరాజు తెలిపారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వరద రాజుల రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డ్ వైస్‌చైర్మెన్ మండ్ల మల్లికార్జునరావు, వంగల నారాయణరెడ్డి, వద్దిబాలుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 3, ప్రభాతవార్త



జగనన్నా ఆరోగ్య సురక్ష 2వ విడత కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టనంలోని వైఎంఆర్ కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రం నందు వైద్యశిబిరం నిర్వ హించారు. ఈ శిబిరంలో రక్తపోటు, షుగర్ వంటి రక్త పరీక్షలు నిర్వహించారు. స్పెషలిస్టు డాక్టర్ అభిలాష్, హిమబిందు, దినేష్ అఫ్తాల్మిక్ అధికారి తేజ వైద్య పరీక్షలు చేశారు. పట్టణంలోని ప్రతి ఒక్కరు జగనన్నా ఆరోగ్య సురక్ష క్యాం పులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శశి భూషన్‌రెడ్డి తెలిపారు. శిబిరాన్ని పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. 316 మందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి శివప్రసాద్‌రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్స్ వెంకటేశ్వర్లు, శోభారాణి, కమ్యూనిటి ఆర్గనైజర్ సుబ్బారెడ్డి, టిబి రోడ్డు సచివాలయం సిబ్బంది, హెల్త్‌సెక్రటరీలు, ఆశాలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## సావిత్రి బాయి జయంతి వేడుకలు

దువ్వూరు, జనవరి 3, ప్రభాతవార్త



మండలంలోని చింతకుంట గ్రామంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యం లో బుధవారం శ్రీసావిత్రి బాయి పూలే 193వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జయరాం మాట్లాడుతూ చదువుల తల్లి సావిత్రీ బాయి పూలే అన్నారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పూలేను సమాజంలో మహిళల చదువు కోసం తన కష్టాలు ఏమాత్రం లెక్కచేయకుండా మహిళల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగార్జున, ఏసోబ్, మహిళలు పాల్గొన్నారు.

## ఆదర్శమూర్తి సావిత్రిబాయి పూలే

గాలివీడు, జనవరి 3(ప్రభాతవార్త):

ఉపాధ్యాయ లోకానికి ఆదర్శమూర్తి సావిత్రిబాయి పూలే అని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(ఆపస్) జిల్లా ఉపాధ్యక్షుడు దేరంగుల రామేశ్వర్ కొనియాడారు. బుధవారం తూముకుంటలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయిపూలే మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రి బాయిపూలే ఒక ఉపాధ్యాయునిగా ఉంటూ సమాజానికి ఎంతో సేవ చేశారని కీర్తించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

కడప ఎడ్యుకేషన్, జనవరి 3, ప్రభాతవార్త



సమాజంలో అసమానతల మీద అలుపెరగని పోరాటం చేసి మహిళా హక్కుల కోసం విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా రాయలసీమ విద్యార్థి యువజన సంఘం (ఆర్ఎస వైఎఫ్), పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యాలయాల్లో వేరు వేరుగా బుధవారం ఘనంగా నివాళులు అర్పించారు. సావిత్రిబాయి పూలే స్త్రీ విముక్తి కోసం మహిళలకు బాలికలకు విద్యను అందించి అనేక పాఠశాలలను స్థాపించి మహిళలకు విద్య అభ్యున్నతికి కృషి చేశారని దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా ఆనాటి మహిళలకు చదువు వద్దంటూ వివక్ష గురిచేశారని వారి ఆంక్షలను దిక్కరించి వారికి సవాలుగా నిలిచి ఎన్నో అవమానాలకు ఎదుర్కొని బాలికలకు మహిళలకు చైతన్యాన్ని నింపి బాలికలకు, మహిళలకు విద్యను అందించారని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కార్యదర్శి ఓరుగంటి నాగేంద్ర బాబు, జిల్లా నాయకులు శివప్రసాద్, శ్రీనాథ్, నగర నాయకులు దుర్గా ప్రసాద్, సుధీర్, విష్ణువర్ధన్‌రెడ్డి, మహమ్మద్ రసూల్, పీరుల్లా, పీడీఎస్‌యూ నగర అధ్యక్షుడు గణేష్, ఉపాధ్యాయులు సువార్తమ్మ, సోఫియా, పద్మావతి పాల్గొన్నారు.

## షర్మిలను కలిసిన సిటీ కాంగ్రెస్ నాయకులు

కడప వైద్యవిభాగం, జనవరి 3, ప్రభాతవార్త



కడప విమానాశ్రయంలో బుధవారం వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షు రాలు షర్మిలను సిటీ కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ కేంద్ర నాయకులతో కలిసిన తరువాత అన్ని విషయాలు వెల్లడిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ అధ్య క్షులు విష్ణుప్రీతంరెడ్డి, సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వెన్నపూస మధురెడ్డి, సమాచార హక్కు చైర్మన్ కోటపాటి లక్ష్మయ్య, మానవ హక్కుల జిల్లా అధ్యక్షులు పాలగిరి శివ, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ల బాబు, సుబ్బారెడ్డి, అమీర్, సురేష్, లావణ్య, శంకర్, అఖిల్ పాల్గొన్నారు.

## చరిత్రలో ధృవతార సావిత్రిబాయి పూలే

కడప వైద్యవిభాగం, జనవరి 3, ప్రభాతవార్త



సావిత్రీబాయి ఆధునిక భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలని, స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని బీసీ సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాసా కోదండరామ్ అన్నారు. బుధవారం స్థానిక ఒంటిమిట్ట మాధవరంలోని జడ్పీ హైస్కూల్లో సావిత్రిబాయీ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి ఆమె గొప్పదనాన్ని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు నాగలక్ష్మి, బీసీ సంక్షేమ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిచరణ్, ఆలూరు వెంకట సుబ్బయ్య, గంజి సుబ్బరాయుడు, ఎంపీ శేషయ్య, జలదుర్గం వెంకటేష్, కోసంగి అయ్యవారయ్య, ఎంపీ కృష్ణయ్య, కల్లేపల్లి వెంకటరమణ, ఎంసీ శ్రీహరి, సోమా వెంకటరమణ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పురుషుల, మహిళల కేంద్ర కారాగారంలో న్యాయవిజ్ఞాన సదస్సు

కడప లీగల్, జనవరి 3, ప్రభాతవార్త

కడప పురుషుల, మహిళల కేంద్ర కారాగారంలో బుధవారం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబాఫకృద్దీన్ సందర్శించి న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం, న్యాయ సహాయ రక్షణ సలహా వ్యవస్థ, పారా లీగల్ వాలంటీరీలు, లీగల్ ఎయిడ్ క్లినిక్స్ విధి విధానాలు తెలిపారు. మానసిక వ్యాధిగ్రస్థులైన ఖైదీల ఆరోగ్య విషయాల పట్ల ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు వహించాలని అలాగే భోజనం సదుపాయాలు పరిశీలించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థను సంప్రదించాలన్నారు. జైలు అధికారులు, సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

## సామాజిక సాధికార యాత్ర విజయవంతం

ఓబులవారిపల్లె, జనవరి 3, ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలో రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సాధికారయాత్ర విజయవంతమైంది. బుధవారం ఓబులవారిపల్లె మండలం పుల్లంపేట చిట్వేలి, పెనగలూరు ఐదు మండలాల నుంచి వైసీపీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో మంగం పేట గ్రామస్థులు, కార్యకర్తలు పాల్గొని సాధికార యాత్ర విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, రామచంద్రారెడ్డి, రమణారెడ్డి, రామసుబ్బారెడ్డి, సకినాలు సుబ్రమణ్యం, ఏపీ ఎండీసీ నాయకులు శ్రీనివాసులు, నాగరాజు, మని, హరి, లోకేష్ పాల్గొన్నారు.

## రఫీ బాషాకు బిరుదు

కడప వైద్యవిభాగం, జనవరి 3, ప్రభాతవార్త

కడప నగరానికి చెందిన ప్రముఖులు సంగీత గాయకులు షేక్ మహబూబ్ బాషా(రఫీబాషా) గత 53 సంవత్సరాల నుంచి సంగీత ప్రియులను అలరిస్తూ ప్రత్యేకంగా గాయకులు మొహమ్మద్ రఫీ పాటలను పాడుతూ ప్రజల మన్ననలు పొందుతున్నందుకు మదర్ బానుబి చారిట బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందిస్తూ ఆంధ్ర మొహమ్మద్ రఫీ బిరుదును బహూకరించారు. ఈ సందర్భంగా సంగీత గాయకులు షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ చిన్నతనం నుంచే పాటలంటే ఇష్టం. అందులో మొహమ్మద్ రఫీ పాటలంటే విపరీతమైన అభిమానం. ఆయనను ఆదర్శంగా తీసుకొని పాటలు పాడుతూ ఆంధ్ర మొహ్మద్ రఫీ బిరుదు రావడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు.

## 5న నిరాహారదీక్ష

కడప కార్పొరేషన్, జనవరి 3, ప్రభాతవార్త



నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని జాబ్ క్యాలెండర్ హామీని విస్మరించిందని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్, బీజే వైఎం రాష్ట్ర నాయకులు బత్తల పవన్ కుమార్ విమర్శించారు. తక్షణమే జాబ్ క్యాలెండరును విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కడపలోని వైజంక్షన్ వద్ద ఉన్న కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 5వ తేదీన జిల్లా కేంద్రంలో నిరా హారదీక్ష చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ నాయుడు, జిల్లా కార్యదర్శి ఓబులయ్య, జిల్లా కోశాధికారి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఎస్‌టీయూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన ఎంఈవో-2

సంబేపల్లె, జనవరి 3, ప్రభాతవార్త:

సంబేపల్లె మండల ఉపాధ్యాయ ఎస్‌టీయూ డైరీ, క్యాలెండర్లను సంబేపల్లె మండల విద్యాశాఖాధికారి-2 శ్రీనివాసులు, సంబేపల్లె జడ్పీహెచ్ఎస్ హైస్కూలు హెడ్మాస్టర్ నరసింహారెడ్డితో కలిసి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ఉపాధ్యాయ, ఎస్టీయూ ముందు ఉంటుందని ముందు ముందు కూడా అలాగే ఉపాధ్యా యుల సమస్యలపై పోరాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, తిరుపాల్ నాయక్, నాగేశ్వర్ నాయక్, మురళీ, రెడ్డప్ప, దామోధర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, పాపిరెడ్డి, ధనుంజయరెడ్డి, గంగిరెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.


**NAME CHANGE**

I shaik Jeshba mehak ( old name ) D/o shaik masthan D. No.1/1910, sree ram nagar yerramukkapalli(post) Near Railway station, YSR kadapa dist Have changed my name as shaik Jazba Ganiyu (new name )

Aadar No.591646397678
Afdavit date: 02/01/2024

## రూ.3వేల పెన్షన్ అవ్వాతాతలకు సీఎం జగన్ వరం

– మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర

తంబళ్లపల్లె, జనవరి 3, ప్రభాతవార్త:



నాడు పాదయాత్రలో నేటి సీఎం జగన్ అవ్వా తాతల పెన్షన్ రూ.3వేలు చేస్తానని ఇచ్చిన హామీ నెరవేర్చి వారి హృదయాల్లో నిలిచాడని మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర కొనియాడారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఆయన ఆధ్వర్యంలో జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సందప్ప మాట్లాడుతూ తంబళ్లపల్లె మండలంలోని 6119 మంది వృద్ధులు, వితంతు, వికలాంగ, ఒంటరి మహిళల పెన్షన్ దారులకు రూ.17,79, 550 పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. సీఎం జగన్ పెంచిన రూ.3వేలు పెన్షన్ అవ్వా తాతల తమ ఆరోగ్యం, మంచి ఆహారం తీసుకొని సుఖంగా ఉండాలని సూచించారు. ఎంపీపీ మాట్లాడుతూ నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలతో అభివృద్ధి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సహకారంతో తంబళ్లపల్లె ఘననీయమైన అభివృద్ధి సాధించిందని పొగడ్తలతో ముంచెత్తారు. అనంతరం నూతన పెన్షన్లను ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డితో పాటు ప్రజా ప్రతినిధులు, అధికారులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వైస్ ప్రెసిడెంట్ కోటిరెడ్డి కరీం, ఎంపీటీసీ సరోజమ్మ, కోఆప్షన్ మెంబర్ జమాల్ బాషా, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మల్లయ్యకొండ ఛైర్మన్ మల్‌రెడ్డి, ఆర్.బీకే ఛైర్మన్‌రెడ్డి మల్‌రెడ్డి, ఎంపీడీవో సురేంద్రనాథ్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంఈవో త్యాగరాజు, ఏపీఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప, ఏఈ హరినాథ్, వైకాపా జిల్లా బీసీ నాయకుడు రామ్మూర్తి, మండల ఉపాధ్యక్షుడు మహేష్‌రెడ్డి, మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయఉద్యోగులు, కార్యదర్శులు, వాలంటీర్లు, పెన్షన్‌దారులు పాల్గొన్నారు.

## అధికారులు లేక వికసిత్ భారత్ వెల వెల

తంబళ్లపల్లె, జనవరి 3, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం జుంజురపెంట, ఆర్‌ఎస్ తాండా పంచాయతీలలో జరిగిన వికసిత్ భారత్ కార్యక్రమం ప్రధాన అధికారులు లేక వెల వెల బోయింది. తంబళ్లపల్లె మండల కేంద్రంలో నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంతో అధికారులు రాలేకపోయారు. దీంతో కార్యదర్శి నరసింహులు అంతా తానై కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమం కోఆర్డినేటర్ మనోహర్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం హాజరైన అధికారులు తమ శాఖల అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను గ్రామ సభకు వివరించారు. తదుపరి లబ్ధిదారులకు ఆయుస్మాన్ భవ హెల్త్ కార్డులు, గ్యాస్ కనెక్షన్ పరికరాలు కోఆర్డినేటర్ మనోహర్‌గౌడ్ పంపిణీ చేశారు. అనంతరం కేంద్ర అభివృద్ధి పథకాల లఘు చిత్రాన్ని ప్రదర్శించారు.కార్యక్రమంలో డా.శివకుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహులు, మాజీ సర్పంచ్ నానికే నాయక్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## గట్టు సుబ్రమణ్యంతో జయచంద్రారెడ్డి బేటీ

బి.కొత్తకోట, జనవరి 3, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె నియోజకవర్గ దివంగత మాజీ ఎమ్మెల్యే ఆలూరి నరసింహారావు కుమారుడు మాజీ టీటీడీ బోర్డు మెంబరు సీనియర్ నాయకుడు అలూరి సుబ్రమణ్యం స్వామితో తెదేపా నేత ప్రముఖ పారిశ్రామికవేత్త దాసిరిపల్లి జయచంద్రారెడ్డి బుధవారం బేటీ అయ్యారు. ఈ సందర్భంగా జయచంద్రారెడ్డి గట్టు సుబ్రమణ్యంతో ఆత్మీయంగా పలకరించి క్షేమ సమాచారం అడిగి రాజకీయ మెళకువలు, సలహాలు, సూచనలు తీసుకొని భవిష్యత్తులో తన వంతు సాయం అందించాలని కృతజ్ఞతా పూర్వకంగా కోరారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మధ్య రాజకీయ సంభాషణలు చోటు చేసుకున్నాయి. అదే విధంగా బి.కొత్తకోట మండలం కోటా ఊరు మాజీ సర్పంచ్ జయచంద్రారెడ్డి, మరియు చిన్న రఘునాథ్‌రెడ్డి మెకానిక్ శివారెడ్డి, శ్రీనివాసులు, అమరనారాయణపురం, సీనియర్ సిటిజన్ శ్రీరాములును మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయ పలకరింపుతో మమేకమయ్యారు. ఆయన వెంట తెదేపా నాయకులు విశ్వనాథరెడ్డి, మార్కరి ఆంజనేయరెడ్డి, మంత్రి ప్రసాద్‌రెడ్డి, మంత్రి గిరిదర్‌రెడ్డి, రంగారెడ్డి, మాజీ సర్పంచ్ మస్తాన్‌రెడ్డి, రంగనాథ్, రెడ్డప్ప, గుంటికుమార్, గట్టమీద ప్రభాకర్, అంగజాల రాజన్న, సుధాకర్‌రెడ్డి, నరసింహారెడ్డి, వెంకటరమణారెడ్డి, అమర్‌నాథ్, రవి, మంజునాథరావు, రమణారెడ్డి, ఆర్.రమణారెడ్డితో పాటు పెద్దఎత్తున తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10వతరగతి విద్యార్థులకు విజయస్ఫూర్తి ప్రత్యేశిక్షణ

పెద్దమండ్యం జనవరి 3 ప్రభాతవార్త



మండలంలోని 10వతరగతి విద్యార్థులకు పరీక్షలు వ్రాయడంలో మెలుకవులు భయాద్రోలణలు పోగొట్టివారికి సమయస్ఫూర్తిని పెంపొందించి ప్రత్యేకశిక్షణను అందించేవిధంగా బుధవారం స్థానికజిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో విజయస్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు.మండలంలోని 7పాఠశాలల విద్యార్థులకు డిసిఈబి కార్యదర్శి నాగమునిరెడ్డి,మోటివేటర్ రామ్మూర్తి,ఎంఈవోలు మనోహర్, రామక్రిష్ణా,సుధాకర్ రెడ్డి,గోర్లసుమన్‌కుమార్,సుబ్బయ్య,మహేష్,ప్రధాన ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు.పరీక్షల్లో ఎంచుకున్న ప్రశ్నకుసమాధానం వ్రాయడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.వీటినిఅవలంబిస్తే పరీక్షల్లోఉత్తీర్ణత అవలీలగా సాధ్యపడుతుందన్నారు.ప్రతివిద్యార్థితడబడకుండా సమాధనాలను క్షుణ్ణంగా ఆలోచించి రాయాలన్నారు.

## పట్టణంలో ఘనంగా సాయిత్రిబాయి పూలే జయంతి

మదనపల్లె, జనవరి 3 ప్రభాతవార్త :



మహిళల్లో చైతన్యం తీసుకురావటానికి పోరాటం చేసిన సావిత్రిబాయిపూలే 193వ జయంతిని బుధవారం పట్టణంలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. బహుజన యువసేన ఆధ్వర్యలో జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూల జయంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపి సన్మానసభ ఏర్పాటు చేశారు. ఈ సభలో అధ్యక్షులు పునిత్ మాట్లాడుతూ సాయిత్రిబాయ్ పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆమె సమాజాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. యువత ముఖ్యంగా ఆడపిల్లలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం పునిత్ బివైఎస్ నాయకులు మహిళా ఉపాధ్యాయలకు మెమోంటోలు ఇచ్చి జ్ఞానాంభిక కళాశాల రమాదేవిని సన్మానించారు. మహిళలు చదువుకోవాలని పట్టుబట్టి పాఠశాలలను స్థాపించిన ఘనత సావిత్రిపూలేబాయికే దక్కుతుందన్నారు. ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ బాలికలకు, దళితులకు విద్య ఎంతో అవసరమని గుర్తించి పాఠశాలలను స్థాపించటం జరిగిందన్నారు. స్వంత ఖర్చులతో పాఠశాలను స్థాపించినా ఆ సమయంలో ఎన్నో ఆడ్డుంకుల ఎదురైయ్యాయి. అయినా పట్టుదలతో పోరాటి మహిళలకు విద్యనందించటం జరిగిందన్నారు. మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం జరిగింది. 1884లో తన భర్త మహాత్మజ్యోతిరావుపూలే కలిసి సత్యశోదక్ సమాజ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఎస్ నాయకులు సతీష్, హరీస్, మహేష్, ఆదిరాయల్, నవీన్, నితష్. జగ్గా, పూర్ణ, బాలు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి

మదనపల్లెక్రైం, జనవరి 3 ప్రభాతవార్త :



సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా బహుజన సమాజ్‌పార్టీ మదనపల్లె మహిళా వింగ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎన్‌టిఆర్ సర్కిల్ రాజ్‌భవన్‌లో బహుజన సమాజ్‌పార్టీచే పూలే చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి బిఎస్‌పి నాయకురాలు సంధ్యారాణి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతంకుమార్‌లు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. సావిత్రిబాయ్‌పూలే సమాజాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. యువత ముఖ్యంగా ఆడపిల్లలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మహిళలు చదువుకోవాలని పట్టుబట్టి పాఠశాలలను స్థాపించిన ఘనత సావిత్రిపూలేబాయికే దక్కుతుందన్నారు. ఉపాధ్యాయురాలుగా పని చేస్తూ బాలికలకు, దళితులకు విద్య ఎంతో అవసరమని గుర్తించి పాఠశాలలను స్థాపించటం జరిగిందన్నారు. స్వంత ఖర్చులతో పాఠశాలను స్థాపించినా ఆ సమయంలో ఎన్నో ఆడ్డుంకుల ఎదురైయ్యాయి. అయినా పట్టుదలతో పోరాటి మహిళలకు విద్యనందించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భారతి, రూపకవిత, సునిత, మంజులమ్మ, వసంతమ్మ, బిఎస్‌పి మదనపల్లె నాయకులు రమణ, బాలాజి శీనూ అరుణ్, శివ, రఘు, ప్రశాంత్, లక్ష్మీపతి, మహేష్, రెడడప్ప, గంగాధర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయూ మండల అధ్యక్షులుగా చంద్రశేఖర్

ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్

మదనపల్లెక్రైం, జనవరి 3 ప్రభాతవార్త :



మదనపల్లె మండల ఎస్టీయూ నూతన కార్యవర్గ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోకల మదుసూదన, రాష్ట్ర కార్యదర్శి ఆర్‌వి.రమణలు పాల్గొన్నారు. నూతన కార్యవర్గం ఎన్నికల్లో మండల అధ్యక్షులుగా చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా గోపాల్‌నాయక్, గౌరవ అధ్యక్షులుగా చలపతి, ఆర్థిక కార్యదర్శిగా చంద్రశేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్‌టియూ నాయకులు గిరిధర్‌నాయక్, నరసింహులు, చలపతి, ఉదయ్‌కుమార్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికుల సమ్మె

పలువురు నాయకులు మద్దతు

మదనపల్లె, జనవరి 3 ప్రభాతవార్త :



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తరపున కార్మికులు సమ్మె చేపట్టారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మస్తాన్ ఆధ్వర్యంలో సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల ప్రధాన సమస్యల పరిష్కారం నిమిత్తం సమ్మె చేపట్టామని, ఎన్నో సమస్యలతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం భాదాకరన్నారు. సుమారు 17 ప్రధాన సమస్యలు కార్మికులు ఎదుర్కొంటున్నారన్నారు. సమ్మెతోనైనా ప్రభుత్వం దిగిరావాలని వారు కోరారు. కార్మికుల చేపట్టిన సమ్మెకు కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు రెడ్డిసాబ్, మండల రూరల్ అధ్యక్షులు సురేంద్రరెడ్డి, జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత, హరిప్రసాద్, స్టూడెంట్స్ విభాగం అధ్యక్షులు హర్ష, రూప బహుదూర్‌లు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను వెంటనే తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జనసేన నాయకులు, ఎస్‌టి సెల్ పి.సోమశేఖర్, ఎస్‌సిసెల్ జిల్లా నాయకులు రవి, మైనార్టీ నాయకులు మహబూబ్ పీర్, పాలేటి అన్వర్, సయ్యద్, శరత్‌కుమార్‌రెడ్డి, బయ్యారెడ్డి, అబ్రాజ్, రఫి, మహమ్మద్‌ఖాసీం సోను, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు

ప్రిన్సిపాల్ మురళీధర్

రామసముద్రం, జనవరి 3 ప్రభాతవార్త :



మండలంలోని జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు మాదకద్రవ్యాలు, మత్తు వ్యవసనాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ మురళీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటుపడి జీవితాన్ని నాశనం చేసుకొంటున్నారని, చదుకోవాల్సిన వయస్సులో ఇలాంటి వాటిని వినియోగించడం వల్ల అనారోగ్య సమస్యలు రావడం, సమాజంలో చిన్నచూపు చూస్తుందన్నారు. మత్తుపదార్తాలు అలవాటుపడితే కలిగే నష్టాలుపై వారు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చంద్రశేఖర్, హెచ్‌కానిస్టేబుల్ చంద్రరాజు, మోహన్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## తవళం శివాలయ పునర్మిణానికి భూమిపూజ

పాల్గొన్న ఎమ్మెల్యే, ఆర్డీఓలు

నిమ్మనపల్లె, జనవరి 3 ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా నిమ్మనపల్లె మండలంలో పేరుపొందిన తవళం శివాయం పునర్మిణానికి బుధవారం భూమిపూజ జరిగింది. దేవాలయ పునర్మిణానికి రూ.3కోట్లతో ప్రతిపాదనలు పంపగా ఇందులో మొదటి విడతగా రూ.కోటి మంజూరు అయ్యింది. ఈ నిధులతో గర్భగుడి నిర్మించడానికి కాంట్రాక్టర్ శ్రీధర్‌రెడ్డిచే పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. భూమిపూజల్లో ఎమ్మెల్యే నవాజ్‌బాషా, ఆర్డీఓ మురళి, ఈఓ మంజుల, జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మెన్ పెద్దిరెడ్డి, మండల సీనియర్ నాయకులు రమణారెడ్డి, ఎంపిపి నరసింహులు, వైఎస్‌ఆర్ పార్టీ కన్వీనర్ సదాశివరెడ్డి,సర్పంచ్ రెడ్డప్ప, ఎంపిటిసి చంద్రమ్మ, ఎంపిడిఓ శేషగిరిరావు, తహశీల్దార్ మంజుల, ఏఈలు హరిప్రసాద్, వసంతరెడ్డి, విఆర్‌ఓ రామక్రిష్ణ పాల్గొనగా దేవాలయ ప్రధాన అర్చకులు నరసింహస్వామి, శంకర్‌శాస్త్రీలచే వేదమంత్రాల మధ్య భూమిపూజ జరిగింది. అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీ బందోబస్తు ఎస్ఐ రామక్రిష్ణ నిర్వహించారు.

## సావిత్రిబాయి పూలే మహిళందరికి ఆదర్శం

మదనపల్లెక్రైం, జనవరి 3 ప్రభాతవార్త :

పట్టణంలోని బిసెంట్ థియోసాఫికల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా అధ్యాపకులు బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురష్కరించుకొని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకొన్నారుర. సభలో వక్తలు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలేసేవలనుకొనియాడారు. ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్‌కో ఆర్డినేటర్ డాక్టర్ శైలజ, ఐక్యూయేసి కోఆర్డినేటర్ డాక్టర్ గన్నవరం శ్రీదేవి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఆనంద్‌రెడ్డి, కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం.రాఘవరెడ్డి, డాక్టర్ డి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

## గోపాల్‌రెడ్డిని పరామర్శించిన టిడిపి నాయకులు

ములకలచెరువు, జనవరి 3 ప్రభాతవార్త :



ములకలచెరువు మండలంకు చెందిన బాజాపా నాయకులు గోపాల్‌రెడ్డిని మండల తెదేపా కన్వీనర్ సిద్ధా పరామర్శించారు. ఈ సందర్భంగా సిద్దా మాట్లాడుతూ ఇటీవల చౌడసముద్రంలో పార్టీ కార్యక్రమంలో పాల్గొని స్వగ్రామానికి వస్తున్న గోపాల్‌రెడ్డిపై కక్షసాధింపులో భాగంగా దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఇందులో గాయపడిన గోపాల్‌రెడ్డిని సిద్దా పరామర్శించారు. ఈయనతో పాటు నాయకులు వెంకటస్వామి, రమణ, కేశవులు, రమణమూర్తి, ఆది, ఉమాశంకర్, రెడ్డప్ప, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## 32మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు



కురబలకోట, జనవరి 3 ప్రభాతవార్త :

మిట్స్ కళాశాలకు చెందిన ఎంసిఏ విద్యార్థులు 32మందికి జిందాల్ స్కాలర్‌షిప్‌లు అందాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ప్రతి ఏటా పీజి చేస్తున్న విద్యార్థులకు మెరిట్ ఆధారంగా అత్యధికంగా 33వేలు, పదివేల చొప్పున మెరిట్ ఆధారంగా ఈ స్కాలర్‌షిప్‌లు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తినాదేళ్ళ, ప్రిన్సిపల్, వేల్ఫేర్ ఆఫీసర్ మౌళాలి అభినందించారు.

## చంద్రబాబునాయుడును సిఎం చేయడమే లక్ష్యం

టిడిపి నేత దాసరిపల్లె జయచంద్రారెడ్డి

కురబలకోట, జనవరి 3 ప్రభాతవార్త :



రానున్న ఎన్నికల్లో చంద్ర బాబు నాయుడునాయుడును సిఎంగా చేయడమే తమ లక్ష్యమని తంబళ్లపల్లె టిడిపి నేత, ప్రముఖ పారిశ్రామికవేత్త దాసిరిపల్లె జయచంద్రారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం కురబలకోట మండలంలో ఆయన సుడిగాలి పర్యటన చేశారు. ఈసందర్భంగా గ్రామస్థాయి నాయకులతో కలసి చర్చలు జరిపారు. ఈ ఎన్నికల్లో తంబళ్లపల్లె నియోజకవర్గంలో టిడిపి జెండాను ఎగురవేసేందుకు ప్రణాళికలను సిద్దంచేస్తున్నామన్నారు. ఈ ఎన్నికల్లో టిడిపి విజయానికి వర్గవిబేదాలను పక్కనపెట్టి కలసి రావాలన్నారు. ఆయన వెంట ఆంజినేయరెడ్డి, అమరనాథ్, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి

పీలేరు, జనవరి 3 ప్రభాతవార్త:



పీలేరులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను బుధవారం టిటిడి కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎంఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గంటికోట వెంకటేష్ మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు,సామాజిక విప్లవ మూర్తి సావిత్రిబాయి 193వ జయంతి జరుపుకోవడం గర్వకారణమన్నారు. మొదటగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం కేక్‌కట్ చేసి కార్యకర్తలు పంచిపెట్టుకొన్నారు. జయంతి ఉత్సవాలు ప్రతి ఏడాది జరుపుకోవడం ఆనవాయతీగా పేర్కొన్నారు. రాజ్యాంగనం కల్పించిన సమానపనికి సమాన వేతనం, సమాన హక్కులను సాధించుకోవడానికి కృషి చేద్దామని పలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల ఇన్‌చార్జ్ చరణ్‌కుమార్, ఎంఎస్‌ఎఫ్ యశస్విని, ఎంఎంఎస్ నాయకురాలు నిర్మల, మల్లేశ్వరి, రెడ్డమ్మ, మాధవి, పార్వతి, రెడ్డమ్మ, సరోజ, నందిని, ఎల్లమ్మ, బిసి యువనాయకులు సునీల్, రమేష్, లోహిత్, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేచే పింఛన్లు పంపిణీ

పీలేరు, జనవరి 3 ప్రభాతవార్త:



పీలేరులో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిచే బుధవారం నూతన పెన్షన్లు పంపిణీ చేశార. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అవ్వాతాతలకు, వితంతువులకు పెంచిన పింఛన్లు పీలేరు సర్పంచ్ షేక్ జీనత్ షఫి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చేతులు మీదుగా పీలేరు పంచాయితీ కార్యాలయంలో రూ.3వేలు అందజేశారు. నూతనంగా మంజూరనైన ఇళ్ళ పట్టాలను ఆర్వులైన వారికి అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాల్లో బాగంగా ముఖ్యమంత్రి చెప్పిన మాట ప్రకారం మూడువేల రూపాయల ఫింఛన్ పెంచి మాట నిలబెట్టుకొన్న ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. రావోయే ఎన్నికల్లో వైసిపిని ఆదరించి మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ఆశీర్వదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 118 కొత్త పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

కేవీపల్లె, జనవరి 3 ప్రభాతవార్త



మండల పరిదిలోని 19 గ్రామ పంచాయతీలలో కొత్తగా మంజూరైన 118 పింఛన్లును బుదవారం కేవీపల్లె మండల పరిషత్తు కార్యాలయం వద్ద పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి అందజేస్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా వాలంటీర్ల ద్వారా సేవలుఅందిస్తున్నదని చెప్పారు. ప్రభుత్వం మారితే జగన్ చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు దూరమవుతాయని కాబట్టి వచ్చే ఎన్నికలలో మళ్లీ వైకాపాకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలోఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి, తహశీల్దారు నరసింహులు,ఎంపీపీ ఈశ్వరమ్మ,. జడ్పీటీసీ గజ్జెల శృతి, సర్పంచి నాగలక్ష్మి,పార్టీ మండల కన్వీనరు వెంకటరమనారెడ్డి,కోఆపన్ సభ్యుడు సైఫుల్లాకాన్, మండల యూత్ కన్వీనరు గజ్జెల శీన్‌రెడ్డి,పీలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ యల్లయ్య, మాజీ జడ్పీటీసీ జయరామ చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాహుదా మత్స్య సహకార సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

నిమ్మనపల్లె, జనవరి 3 ప్రభాతవార్త :



మండలంలో జరిగిన మత్స్య సహకార సంఘం ఎన్నికలు ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి మోహనక్రిష్ణ, బాహుదా అధికారి నరసయ్య నేడొక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షునిగా పారపట్ల రమణయ్య, ఉపాధ్యక్షులుగా రమణారెడ్డి ఏకగ్రీవం కాగా సంఘం సభ్యులు 22మంది పాల్గొన్నారు.

## నూతన సంవత్సర కేలండర్‌ను ఆవిష్కరించిన ఎన్‌జీవో నాయకులు

బద్వేలు, జనవరి 3 ప్రభాతవార్త :



2024 నూతన సంవత్సర కేలండర్‌ను ఎన్‌జీవో అధ్యక్షులు అమర్‌నాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. బుధవారం ఎన్‌జీవో హోంలో నిర్వహించిన ఎన్‌జీవో అసోసియేషన్ కార్యక్రమంలో ఈకేలండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ శివరామిరెడ్డితో పాటు ఎన్‌జీవో సంఘం ఉపాధ్యక్షులు మల్లికార్జునరావు, వెంగయ్య, జాయింట్ సెక్రటరీ వెంకటమ్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగరాజ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు మదుసూదన్‌రెడ్డి, ఎన్‌జీవో సభ్యులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయంలో ధనుర్మాస పూజలు

బద్వేలు రూరల్, జనవరి 3 ( ప్రభాతవార్త):



పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి ఆంజనేయ నగర్‌లో వెలసిన ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ధనుర్మాసం పురస్కరించుకొని ఆలయ కమిటీ సభ్యులు గంగిరెడ్డి, పుల్లయ్య, గుబ్బా వెంకట సుబ్బయ్యతో పాటు పలువురి ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకం, ఆకుపూజ, సిందూరం, అర్చన , విశేష పూజలు నిర్వహించారు. ప్రత్యేక ఉభయదాతలుగా అడ్వకేట్ పత్తి నాగేంద్ర ప్రసాద్, సతీమణి, హేమలత,దేవతి సురేష్‌బాబుతో పలువురు ఉభయదాతలకు ఆలయ పూజారి జయసింహా , శేఖర్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

పెండ్లిమర్రి, జనవరి 3, ప్రభాతవార్త:



మండలంలోని చెర్లోపల్లె గ్రామ పంచాయతీలో బుధవారం భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి టీడీపీ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. టీడీపీ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. కమలాపురం నియోజకవర్గం తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే సంపూర్ణంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి కిశోర్‌రెడ్డి, మాజీ ఛైర్మన్ పొలతల విశ్వనాథరెడ్డి, రామగంగిరెడ్డి, రఘునాథరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఈశ్వర్‌రెడ్డి అన్నమయ్య, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఇళ్లు దుకాణాలకు పన్నులు వసూలు చేయండి

– డీఎల్‌పీవో పార్వతమ్మ

రామాపురం, జనవరి 3, ప్రభాతవార్త:



13 గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామ పరిధిలో దుకాణాలు, పక్కా గృహాలు ఆయా గ్రామ పరిధిలో దుకాణాలు, పక్కా గృహాలు సంబంధించిన ట్యాక్స్‌లు ఈనెల 31లోపు 50% వరకు పూర్తి చేయాలని అన్నమయ్య జిల్లా డీఎల్‌పీవో పార్వతమ్మ అన్నారు. స్థానిక ఎంపీడీవో సభ భవనంలో బుధవారం పంచాయతీ కార్యదర్శి సమావేశం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామం సచివాలయ కార్యదర్శులు ప్రతి ఇంటికెళ్లి దుకాణాల వద్దకు ప్రజలకు అవగాహన కల్పించి పన్నులు వసూలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హైదర్‌వలీ, ఈవోపీఆర్డీ ఉషారాణి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి

ఎంపిడిఓ నారాయణస్వామి

రామసముద్రం, జనవరి 3 ప్రభాతవార్త :



మండలంలో ఈనెల 5న జరిగే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ నారాయణ స్వామి, ఈఓఆర్డి సుధాకర్‌లు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగన్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, డాక్టర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు విజయవంతం చేయాలని అన్నారు.

## సామాజిక విప్లవ మూర్తి సావిత్రిబాయి పూలే

పీలేరు, జనవరి 3 ప్రభాతవార్త :



సామాజిక విప్లవమూర్తి సావిత్రిబాయి పూలే 193వ జయంతిని అగ్రహారం పంచాయితీ ఎస్‌టి కాలనీలో సావిత్రి బాయిచిత్ర పటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం తన జీవితం మొత్తాన్ని త్యాగం చేసిన ఆదర్శమూర్తి సావిత్రిబాయి పూలే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయునిగా, మహిళలు చదవుకోవడం ద్వారానానే సామాజిక, రాజకీయ, ఆర్థిక సాధికారిత సాధిస్తారని, స్వేచ్ఛాయుత వాతావరణంలో పొందడానికి కావాల్సిన పరిస్థితులు ప్రభుత్వాలు కల్పించాలని గొంతెత్తి పోరాడిన దీరవనితని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులురాలు రాజమ్మ, రాష్ట్ర గిరిజన సమైక్య పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు కిల్లా విజయకుమార్, భారతీయ అంబేద్కర్ సేవ జిల్లా కోకన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు, మాలమహానాడు సీనియర్ నాయకులు కె.గట్టప్ప, రాష్ట్ర కార్యవర్గసభ్యులు తుమ్మల దరణ్‌కుమార్, భారతీయ అంబేద్కర్ సేవా సంఘం జిల్లా అధికార ప్రతినిధి మచ్చా రెడ్డయ్య, జిల్లా వ్యవసాయ అధ్యక్షులు దప్పేపల్లి సురేంద్ర, పీలేరు మండల అధ్యక్షులు చీకటిపల్లి మల్లికార్జున, భారతీయ అంబేద్కర్‌సేన కార్యవర్గ సభ్యులు హరినాథ్, గురవయ్య, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రితేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

బద్వేలు, జనవరి3 (ప్రభాతవార్త ):

మాజీ మంత్రి కీ.శే. బిజివేముల వీరారెడ్డి మనవడైన యువనేత రితేష్‌రెడ్డి 39 వ జన్మదిన వేడుకలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం నాయకులు కొంకుల రాంబాబు ఆధ్వర్యంలో 39 కేజీల కేక్‌ను విజయమ్మ సమక్షంలో కట్ చేసి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ పల్లెపల్లెకు రితీష్ అన్న కార్యక్రమం ద్వారా తెలుగుదేశానికి నియోజకవర్గంలో పూర్వవైభవం వచ్చిందని నాయకులు, కార్యకర్తలు ముందుకు వచ్చి ఉత్సాహంగా పనిచేస్తున్నారన్నారు. నా తనయుడు యువనేత రితేష్‌రెడ్డి ఉత్సాహంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతూ అందరితో సమన్వయంతో పనిచేస్తునా న్నరని ఆమె అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయ కులు కొంకుల రాంబాబు, పట్టణ అధ్యక్షులు వెంగళరెడ్డి, కొంకుల వెంకటరమణ, తుడిమెళ్ల వెంకటసుబ్బయ్య, ఉప్పలపాటి వెంకటసుబ్బయ్య, బిగ్‌బాస్, కొంకుల శ్రీరాములు, పెరగు వెంకటయ్య, మాచుపల్లె క్రిష్ణారెడ్డి, నాగభూషణం, నానబాల వెంకటేశ్వర్లు, గనమంతు రాజేష్, మాచుపల్లె లక్ష్మిదేవి, మనోజ్, అలంగీర్, తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**నేటి మహిళలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి**

**ఆర్డీవో ఆకుల వెంకటరమణ**

**బద్వేలు రూరల్ , జనవరి 03 ప్రభాతవార్త :**



చదువుల తల్లి సావిత్రి భాయి పూలే నేటి విద్యార్థినీ, విద్యార్థులు మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని ఆర్డీవో ఆకుల వెంకటరమణ, తహశీల్దారు మదుసూధన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి , సగర కార్పోరేషన్ చైర్మన్ రమణమ్మ, శీనయ్య, యోగివేమన యూనివర్సిటి ఈసీ మెంబర్ కొండపల్లి సుబ్బారావులు అన్నారు. బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పురస్కరించుకుని సిద్దవటం రోడ్డులోని ఆమె విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహారాష్ట్ర రాష్ట్రంలోని నయాగావ్ అనే గ్రామంలో 1831 జనవరి 3న జన్మించిందని, భారతీయ సమాజంలో మహిళలు చదువుకోవడం, మహిళలు ఉద్యోగం చేయడం, ఆస్థిలో హక్కు కలిగి ఉండటం నిషేధం ఉన్న రోజులలో చదువు కోసం అనేక అవమానాలు, వేధింపులు ఎదుర్కొంటూనే బాలికల వసతిగృహాలను ఏర్పాటుచేసిన మహిళా విద్యా వేత్త సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అలాంటి మహిళను నేటి సమాజంలోని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం సగర కార్పోరేషన్ చైర్మన్ రమణమ్మ, 34వ వార్డుకౌన్సిలర్ చక్రపాణి ఉమ, 18వ వార్డు కౌన్సిలర్ వెంకటసుబ్బమ్మ, కౌన్సిలర్ రెడ్డెమ్మ, లైబ్రేరియన్ లక్ష్మిదేవి,లను ఆర్డీవో వెంకటరమణ, చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, బీసీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు అనిల్‌కుమార్ రాజు, పూలే ఆశయ సాధన సమితి చైర్మన్ గురుమూర్తిల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం డైరీ, కేలండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సత్తార్, పామూరు వెంకటేశ్వర్లు, పిడతల రవికుమార్, చాంద్‌బాష, రెడ్డెయ్య, సృజన్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసుల రెడ్డి, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు బుర్రిరాజా, రంగరాజు, రాజగోపాల్, ఆనందరాజు, రామక్రిష్ణతో పాటు పలువురు బీసీ సంఘం నాయకులు వెంకట స్వామితో పాటు పలువురు పాల్గొన్నారు.

# సంబేపల్లె హైస్కూల్లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**– ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్‌బీఐ మేనేజర్ బ్రాహ్మణి**

**సంబేపల్లె, జనవరి 3, ప్రభాతవార్త:**



బాలికలకు విద్యా ప్రధాత సావిత్రిబాయి పూలే అని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంబేపల్లి బ్రాంచ్ మేనేజర్ బ్రహ్మణి అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం ఉదయం ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సంబేపల్లె హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బ్యాంక్ మేనేజర్ బ్రాహ్మణి మాట్లాడుతూ ఆనాటి సమాజపు కట్టుబాట్లను దిక్కరించి భారతదేశపు మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు అయిన ఘనత సావిత్రిబాయి పూలేదే అన్నారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని ఆమె చెప్పారు. సాంఘిక దురాచారాల నిర్మూలనలో ఆమె కృషి ఎనలేనిదని వివరించారు. అనాథ స్త్రీలకు పిల్లలకు శరణాలయాలు, ఆశ్రమాలు ఏర్పాటు చేసిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. అనంతరం పాఠశాలలో మహిళా ఉపాధ్యాయునిలుగా పనిచేస్తున్న భౌతిక శాస్త్ర ఉపాధ్యాయిని ఉమాదేవి, హిందీ ఉపాధ్యాయురాలు సుజాతబాయి, ప్రత్యేక విద్య ఉపాధ్యాయురాలు రావూరి సుజాతలను పూలమాలలతో దుశ్శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి ఓబుల్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా అభ్యున్నతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన ఆదర్శమూర్తి పూలే

**లక్కిరెడ్డిపల్లె, జనవరి 3, ప్రభాతవార్త:**



మహిళా అభ్యున్నతి కోసం తమ జీవితాన్ని త్యాగం చేసిన ఆదర్శమూర్తి సావిత్రిబాయి పూలేనని ముదిరాజ్ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు లక్ష్మిరాజ్యం పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే 193 జయంతి సందర్భంగా బుధవారం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొట్టమొదటిగా మహిళా ఉపాధ్యాయురాలుగా పని చేసే మహిళలందరూ చదువుకోవాలన్నదే ఆమె ఆశయం. మహిళలు చదువుకొని సామాజిక రాజకీయ రంగాలలో రాణించాలన్నదే ఆమె కోరిక. మహిళలు సామాజిక రాజకీయంగా ఆర్థికంగా ఎదిగితే ఆ కుటుంబం బాగుంటుందని భావించే వారిని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు లక్ష్మిదేవి, అరుణకుమారి, రెడ్డిచైతన్య, అచ్చమ్మ, ఎప్యారీ, రజియా, సఉబ్బమ్మ, ఫరీదా లక్ష్మీ, అరుంధతి తదితరులు పాల్గొన్నారు.

# గోపాల్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన అటవీశాఖాధికారులు

**రామాపురం, జనవరి 3, ప్రభాతవార్త:**



అన్నమయ్య జిల్లా రాయచోటి రేంజ్ గువ్వలచెరువు బీట్‌లో ప్రొటెక్షన్ వాచర్‌గా పనిచేసఉన్న బి.గోపాల్(38) విధి నిర్వహణ ముగించుకొని తిరిగి వస్తుండగా రామాపురం-లక్కిరెడ్డిపల్లె రహదారి వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. గోపాల్ కుటుంబాన్ని ఆదుకునేందుకు సబ్ డివిజనల్ అధికారి శ్రీనివాసులు గోపాల్ కుటుంబానికి బుధవారం రూ.1.35లక్షలు అందించారు. అటవీశాఖ ఒక విలువైన, నమ్మకమైన వ్యక్తిని కోల్పోయామని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాయచోటి రేంజర్ స్ఫూర్తి నగరవనం రాయచోటి రేంజ్ అధికారి రఘుశంకర్, డీఆర్ఓ రమేష్, రాయచోటి సెక్షన్, భరణికుమార్, ఇన్‌ఛార్జి సెక్షన్ ఆఫీసర్ గువ్వలచెరువు సెక్షన్ ఏపీ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్, కడప యూనిట్‌కు చెందిన నాగరాజు, ప్రెసిడెంట్ రాజశేఖర్‌రాజు, వైస్ ప్రెసిడెంట్ మరియు సర్కిల్ రెప్రజెంటేటీవ్ శ్రీనివాసులు, జనరల్ సెక్రటరీ విశ్వనాథ్, ట్రెజరర్, రాయచోటి రేంజ్ ఇతర అటవీశాఖాధికారులు పాల్గొన్నారు.

# బాబూ ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ

**జమ్మలమడుగు, జనవరి 3, ప్రభాతవార్త:**



పెద్దముడియం మండలం మేడిదిన్నె గ్రామంలో బుధవారం జమ్మలమడుగు తెదేపా అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి బాబూ ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానాడులో మినీ మేనిఫెస్టోలో భాగంగా తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పేరుతో ఆరు పథకాలను ప్రవేశపెట్టారు. ఇందులో భాగంగా తల్లికి వందనం కింద పిల్లలను స్కూళ్లకు పంపే ప్రతి మహిళకు సంవత్సరానికి రూ.15వేలు ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి వేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాపారాయుడు, నాగరాజు, పొన్నపు రెడ్డి జయరామిరెడ్డి, బోడెన్న, వెంకటేష్, పెద్దపెదయ్య, చిన్నపెద్దయ్య, శ్రీనివాసులు, సురేంద్ర, హరినాథ్, చిన్నపెద్దయ్య, శ్రీనివాసులు, సురేంద్ర, హరినాథ్, యుగంధర్, శేఖర్, సుబ్బరాయుడు, గంగాధర్, రాయుడు, సంజీవ, శ్రీనివాసులురెడ్డి, తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యసేవలే లక్ష్యం

**ఎమ్మెల్యే నవాజ్‌బాషా**

**మదనపల్లె, జనవరి 3 ప్రభాతవార్త:**



ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. బుధవారం పట్టణంలోని మేధరవీధి, నిమ్మనపల్లె రోడ్డులోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్య రంగానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ద కనపరచడమే కాకుండా ఏటా వేలకోట్ల రనుపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు. పట్టణంలో పెరిగిన జనాభా వైద్యఅవసరాలను దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటిలో ప్రతి రెండు కిలోమీటర్లకు ఒక అర్బన్ సెంటర్ నిర్మించి పట్టణ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యమన్నారు. ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందించి ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా చర్యులు తీసుకొంటున్నారన్నారు. ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలందరనూ ఆశీర్వందించి మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీల, డిఎంహెచ్ఓ లక్ష్మీ, కౌన్సిలర్లు ఎస్.షర్మిలాభాను, ఫర్జానారఫి, రేణుక, ఈశ్వర్‌నాయక్, మేస్త్రీ శ్రీనివాసులు, వైఎస్ఆర్ సిపి నాయకులు ఇర్ఫాన్‌ఖాన్, గుండ్లూరు రఫి, షరీఫ్, పసుపురవి, చందూరెడ్డి, బావిజ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ఆరోపణలు అర్థరహితం

**అభివృద్ధి చేశాం ఆదరించండి : ఎమ్మెల్యే**

**కురబలకోట, జనవరి 3 ప్రభాతవార్త :**



జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలనుచూసి ఓర్వలేక టిడిపి అధినేత చంద్రబాబునాయుడు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని తంబళ్ళపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం అంగళ్ళులోని వైఎస్ఆర్ ఫించన్ల పెంపు కానుక పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన తంబళ్ళపల్లె నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామన్నారు. గండికోట నుంచి రెండు టిఎంసిల నీటిని నిల్వ చేసేందుకు ముదివేడు రిజర్వాయర్ నిర్మాణాన్ని చంద్రబాబు అడ్డుకోవడం తగదన్నారు. అదేవిధంగా ప్రతి పల్లెకు అభివృద్ధికార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. టిడిపి నాయకులుచేస్తున్న ఆరోపణలు ఎవరూ పట్టించుకోరాదని కోరారు. రానున్న ఎన్నికల్లో జగనన్నను మళ్లీ సిఎం చేసేందుకు ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు. మండలానికి కొత్తగా 66 ఫించన్లు మంజూరు కాగా మొత్తం 6640పించన్లకు రూ.1.20కోట్లు వాలంటీర్ల ద్వారా ఫించన్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఫించన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దస్తగిరిసాబ్, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, జడ్పిటిసి జ్యోతి, వైస్ ఎంపిపిలు అమరనాథ్‌రెడ్డి, భూదేవి, సర్పంచ్‌లు పోరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, ఆర్‌కె.క్రిష్ణారెడ్డి, సుజాత, నాగరత్నఈశ్వర్, సోమిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ డిఆర్.ఉమాపతిరెడ్డి, ఆర్‌బికె చైర్మెన్ శివశంకర్‌రెడ్డి, నాయకులు ఈశ్వర్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ చంద్రానాయక్. అధికారులు దిలీప్‌కుమార్, భీమేశ్వర్‌రావు, వెంకటరెడ్డి, రామ్మూర్తినాయక్, శేషగిరికుమార్, చంద్రకళ, మైనార్టీ నాయకులు ఎహసానుల్లా, ఫజురుల్లా తదితరులు పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలి

**– పెన్షన్ పెంపు ఘనత వైకాపా ప్రభుత్వానిదే**

**పులివెందుల రూరల్, జనవరి 3, ప్రభాతవార్త ః**



నూతన సంవత్సరం అంటే కేవలం క్యాలెండరు మార్పు కాదని, పేదల జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని పులివెందుల మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ అన్నారు. రాష్ట్రంలో పెన్షన్ పెంపు ఘనత వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వానిదే అని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న సామాజిక పెన్షన్లను రూ.3వేలకు పెంచి పంపిణీ కార్యక్రమాన్ని పులివెందులలో బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, రెండో వైస్‌చైర్మన్ హాఫీజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల చదువుకోసం పాటుపడిన చైతన్యమూర్తి

**పులివెందుల, జనవరి 3, ప్రభాతవార్త ః**



ఆడపిల్లల చదువుకోసం నిరంతరం పాటుపడిన చైతన్యమూర్తి సావిత్రిబాయిపూలే అని ఎంఈవో వీరారెడ్డి కొనియాడారు. జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పులివెందులలోని ఇస్లాం ఉర్దూ హైస్కూల్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సావిత్రిబాయి చిత్రపటం వద్ద ప్రధానోపాధ్యాయుడు సుధాకర్‌రెడ్డి, ఎంఈవో వీరారెడ్డి, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు లలితను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వృద్ధాప్య పింఛన్ 3వేలకు పెంచిన రాష్ట్ర ప్రభుత్వం

**ఎమ్మెల్యే రాచమల్లు**




**ప్రొద్దుటూరు, జనవరి 3, ప్రభాతవార్త**

రాష్ట్రంలోని వృద్ధులకు, వితంతువులకు,దివ్యాంగులను సంరక్షించుకోవడమే వైకాపా ప్రభు త్వ ప్రధాన లక్ష్యం అని అందులో భాగంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వృద్ధ్యా పింఛన్ కానుకను 3వేలకు పెంచినట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వృద్ధాప్య పింఛన్ కానుకను ఆయన లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ సంధర్బంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ గత చంద్రబాబు ప్రభుత్వంలో ప్రతి నెలకు వెయ్యి రూపాయలు మాత్రమేయ అందించే వారని గుర్తుచేశారు. ఎన్నికలు నాలుగు నెలలు ఉండగా 2వేలకు పెంచారని తెలిపారు. 2024సార్వత్రిక ఎన్నికలలో వైకాపా మెనిఫెస్టోలో పింఛన్లను ఐదు వేల రూపాయలకు పెంచేలా ప్రకటించాలని సీఎం జగన్‌కు విజ్ఞప్తిచేశారు. అనంతరం మూడు వేలకు పెంచిన పింఛన్‌లను లబ్దిదారులకు ఆయన పంపిణి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, మండలా ధ్యక్షులు శేఖర్‌యాదవ్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ పాతకోట బంగారురెడ్డి, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటి సభ్యులు కాకర్ల నాగేశారెడ్డి, కల్లూరు నాగేంద్రారెడ్డి, కౌన్సిలర్లు వరి కూటి ఓబుల్‌రెడ్డి, కమాల్‌బాష,పాతకోట వంశీధర్‌రెడ్డి, భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి, గాజుల శివజ్యోతి, వైకాపా నాయకులు షేక్ నూరి, పాలగిరి ఖాజా, మల్లికార్జున యాదవ్, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టిబాబు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీ టీసీలు, వృద్ధులు, వితం తువులు, వికలాంగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# న్యాయ వ్యవస్థను గౌరవాన్ని పెంచే బాధ్యత న్యాయవాదులదే

**రాయచోటి 5వ అదనపు జిల్లా జెడ్జి కృష్ణుని కుట్టి**

**రాయచోటి ,జనవరి03,ప్రభాత వార్త :**



భారత దేశ ప్రజాస్వామ్యానికి మూల స్థంభమైన న్యాయవ్యవస్థ గౌరవాన్ని పెంచి దానిని కాపాడుకోవాల్సి న బాధ్యత న్యాయవాదుల బుజస్కందాలపై ఉంటుందని రాయచోటి 5వ అదనపు జిల్లా జెడ్జి కోర్టు హాల్లో ఆయన ఆవిష్కరించారు. ఐఎల్ కడప అన్నమయ్య జిల్లాల వర్కింగ్ ప్రసిడెంట్ టి.ఈశ్వర్ జాయింట్ సెక్రటరీ ఎం.ఖాదర్ బాషా నేతృత్వంలో ఈ కార్యక్రమమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులుఅందరూ కూడా న్యాయవ్యవస్థలో భగమని ప్రజల హక్కులను కాపాడడంలో న్యాయవాదులు ముందుంటారని రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్‌తో సహా దేశంలో చాలా మంది స్వతంత్ర్య సమర యోదులుగా న్యాయవాదులు ఉన్నారని అన్ని క్లిష్ట సమయాల్లో న్యాయవాదుల పాత్ర దేశంలో మరిచిపోలేనిదని వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుతమున్న న్యాయవాలు అందరూ కూడా న్యాయవ్యవస్థ ఔనత్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంమలో ఐఏ యల్ న్యాయ వాదులు షరీఫ్, రాజ్ కుమార్ రాజు, ధనుంజయ్ కుమార్, చిన్నయ్య, ఆనంద్ కుమార్, అజంతుల్లా, పి రెడ్డెయ్య, టివి రమణ, రాజ్ కుమార్, రవిశంకర్, ఆదిరెడ్డి నాయక్, కేవి రమణ, నిరంజన్, సయ్యద్, ఖిజార్ అలీ, జూనియర్ ఆనంద్, ఖుష్ణుమా, వరలక్ష్మీ, శివమ్మ, మహబుబ్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

# సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

**కలక్టరేట్ ను ముట్టడించిన అంగన్వాడీలు కార్మిక సంఘాం నేతలు**

**రాయచోటి ,జనవరి03,ప్రభాత వార్త :**



రాష్ట్రంలో గత 22 రోజులుగా అండన్వాడీ న్యాయపరమైన సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని అంగన్వాడీలపై అసత్య ప్రచారాలు మానుకొని సమ్మె విరమణకు ప్రభుత్వం కృషి చేయాలని కార్మిక సంఘం నేతలు వామపక్షాల నేతలు కోరారు. బుధవారం అంగన్వాడీ సమస్యలు పరిష్కారం కోసం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమమం చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోలీసుల ఆంక్షలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదదలు చేశారు. మద్యహ్నాం మూడు గంటలకు ఎఐటియుసి నాయకత్వంలో కల్కటరేట్ లోనికి పోవడానికి ప్రయత్నించిన అంగన్వాడాలను ఏఐటియుసి నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్బంగా పోలీసులకు అంగన్వాడాలకు తోపులాట జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలను నట్టేట ముంచారని ఆరోపించారు. ఇచ్చిన మాట అమలు చేయాలని అడిగితే అంగన్వాడీలపై అసత్య ప్రచారం చేయిస్తు ఉద్యమాలపై నిర్బంధాలు పెట్టి బెదిరింపులతో సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు. తదితరులు పాల్గొన్నారు.

# మహిళల కోసం అహర్నిశలు కృషి చేసిన సంఘ సంస్కర్త సావిత్రిభాయి పూలే

**రాయచోటి ,జనవరి03,ప్రభాత వార్త :**




దేశంలో మహిళల హక్కుల కోసం మూడనమ్మకాలను పారద్రోలి భారత దేశం గర్వించదగ్గ మహిళా గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిభాయి పూలే అని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ ఎం సుధాకర్‌రెడ్డి అన్నారు. రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రి భాయి పూలే చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సావిత్రిభాయి పూలే పురుషులతో సమానంగా విద్యావకాశాలు, హక్కుల కోసం కృషి చేశారని తెలియజేశారు. దేశంలోనే మెట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా కీర్తి గడించి రచయితగా సామాజిక స్పృహ కోసం కృషి చేశాయని తెలియజేశారు. లింగ వివక్షపై అలుపెరగని పోరాటం చేశారని గుర్తు చేశారు. ఇప్పటికీ మహారాష్ట్రలో సావిత్రబాయి పూలే జయంతిని మహిళల పాఠశాలల్లో బాలికా దివాస్ గా నిర్వహిస్తున్నారని సమాజ సేవ కోసం భర్త అడుగు జాడల్లో నడచి ఎన్నో విద్యాసంస్థలను నెలకొల్పి విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజి వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# శ్రీరామ శోభాయాత్ర ర్యాలీ

**నందలూరు, జనవరి 3 ప్రభాతవార్త**



జనవరి 6వ తేదీ శనివారం ఉదయం 8.30 గంటలకు నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ మారమ్మ దేవాలయం నుంచి శ్రీ అయోధ్యరామయ్య శోభాయాత్ర ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం వరకు బైకుర్యాలీ నిర్వహించబడుతుందని మండల హిం దూ జనసంఘ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు బుధవారం మాట్లా డుతూ నందలూరు మండలంలోని అన్ని హిందూ దేవాలయాలకు, శ్రీరామాంజ నేయ కాషాయాత్వజాలు, ఓంకార కాషాయ ధ్వజాలు ఇవ్వడం జరిగింది. పాటూరు నుంచి పొత్తపి వరకు ఉన్నటువంటి అన్ని హిందూ దేవాలయాలకు ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో నందలూరు మండల హిందూ జనసంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# అయోధ్య రామయ్య పూజిత అక్షింతలు పంపిణీ

**కడప కార్పొరేషన్, జనవరి 3, ప్రభాతవార్త:**



అయోధ్య రామయ్య పూజిత అక్షింతలు రవీంద్రనగర్ లోని ప్రతి గడపకు పంపిణీ చేసినట్లు మొయిళ్లకాలువ శ్రీనివాసులురెడ్డి, రవీంద్రనగర్ బీజేపీ మండల అధ్యక్షులు యాపమాని హరినారాయణరావులు పేర్కొన్నారు. బుధవారం మంగళ వాయిద్యాల నడుమ ఇంటింటికి పూజిత అక్షింతలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో భవ్యమైన రామాలయం నిర్మితమవుతుందని తెలిపారు రాముల వారి ఆశీస్సుల కొరకు అక్షింతలు దేశవ్యాప్తంగా పంపిణీ చేస్తున్నారు. అందులో భాగంగా రవీంద్రనగర్‌లో కూడా ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఆర్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ బీచు నరేష్‌కుమార్‌రెడ్డి, కమలాకర్, బుధవారపు కృష్ణమూర్తి, సుబ్రమణ్యం, ఎర్రమాచు కృష్ణారెడ్డి, గాజులపల్లి కృష్ణ కులాయ్, భాను ప్రసాద్, హేమంత్, నరేష్, జయరామిరెడ్డి, పవన్, సత్యం పాల్గొన్నారు.

# మద్యం అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

**వేంపల్లె, జనవరి 3, ప్రభాతవార్త ః**



ప్రభుత్వం నియంత్రించిన మద్యం అక్రమ రవాణా చెలామణి, నిల్వలు, విక్ర యాలు చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని సీఐ చాంద్‌బాషా హెచ్చరించారు. బుధవారం ఆయన ఆదేశాల మేరకు పోలీసులు అక్రమ మద్యం విక్రయాల పై దాడులు నిర్వహించారు. గండిరోడ్డులోని రంగారెడ్డి వద్ద ఉన్న అక్రమ మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్ల కిరణ్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

**గాలివీడు, జనవరి 3(ప్రభాతవార్త):**



తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మాజీ ఎమ్మెల్యే, రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ రమేష్‌కుమార్‌రెడ్డి, రాజంపేట పార్లమెంటరీ టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంలు పేర్కొన్నారు. బుధవారం వారు మండలంలోని బోరెడ్డిగారిపల్లెకు చెందిన టీడీపీ నాయకులు దేరంగుల శ్రీరాములు జ్ఞాపకార్థం వారి కుమారుడు దేరంగుల రామాంజనేయులు ఇచ్చిన విందు కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం వారు ఆ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు జరిగినా తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉన్నదని దీనికంతటికీ కారణం వైసీపీ ప్రభుత్వం అవలంభించే విధానాలేనని దుయ్యబట్టారు. రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు పెరిగిపోయాయని, ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారు అన్యాయానికి గురవుతున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ హయాంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశామని కానీ ప్రస్తుతం ఉన్న వైసీపీ ప్రభుత్వం వాటన్నిటినీ రద్దు చేసిందని తెలిపారు. ఈ ప్రభుత్వం ఒక పక్క విద్యుత్ చార్జీలను పెంచుతూ మరొకపక్క నిత్యావసరాల ధరలను పెంచడంతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు ఏడాదికి ఒక్కొక్కరికి రూ.20 వేలు మహిళలకు సంవత్సరానికి 3 సిలిండర్లు ఉచితంగా అందించడంతో పాటు నెలకు రూ.1500 కుటుంబంలోని ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15 వేలు నిరుద్యోగులకు నెలకు రూ.3 వేలు అందివ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ ఉపాధ్యక్షులు మందపాటి రవీంద్రబాబు, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, మాజీ వైస్ ఎంపీపీ మోపూరి రమణయ్య, మాజీ ఎంపీటీసీ అంజనమ్మ, మాజీ వక్ఫ్ బోర్డ్ మెంబర్ మహబూబ్‌బాషా, టీడీపీ నాయకులు రెడ్డిప్రసాద్‌రెడ్డి, నాగేశ్వరరావు, సాయిరెడ్డి, బాలాజీ, వీరాంజనేయులు, పద్మనాభయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దకారం పల్లెలో పశువిజ్ఞాన బడి

**రాజంపేట జనవరి 3 ప్రభాతవార్త:**



జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని పెద్ద కారంపల్లి,చిన్న కారంపల్లి గ్రామాలలో పశు సంవర్ధక శాఖ ఉపసంచాలకులు వై.విజయ భాస్కర్ రావు,సహాయ సంచాలకులు డాక్టర్ కె.ప్రతాప్ ఆధ్వర్యంలో పశువిజ్ఞానబడి నిర్వహించారు.యాజమాన్య పద్ధతుల గురించి,గాలికుంటు టీకాలు, పశుగ్రాసములు పెంపుదల వంటి అంశాల పై పాడి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విజయ భాస్కర్ రావు మట్కాడుతూ కార్యక్రమంలో భాగంగా నాలుగు నెలలు దాటిన దూడలు నుండి సుమారు 146 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు.అలాగే ముసర వ్యాధి పథకంలో భాగంగా 500 గొర్రెలు మేకలకు చీర పారుడు టీకాలు వేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జె.వి.ఓ వరదయ్య,ఎల్ ఎస్ ఏ బసవరాజు,ఓ.ఎస్ లు వరలక్ష్మి,హరిబాబు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎస్పీ

**వీరబల్లి,జనవరి03,ప్రభాత వార్త :**



వీరబల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల దగ్గర ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన క్రీడా మైదానంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు బుధవారం ప్రారంభించారు. ఈ మైదానంలో లివిన్ డయాగ్నస్టిక్స్ అధినేత గాలివీటి వివేకానంద రెడ్డి, మండల వైసిపి నాయకుడు గాలివీటి వీరనాగిరెడ్డి లు తమ సొంత ఖర్చులతో ఏర్పాటు చేయడం జరిగింది. మోదటి సారిగా మాజీ జెడ్పీటీసీ కీ॥శే॥ గాలివీటి రామక్రిష్ణా రెడ్డి పేరు మీద రామక్రిష్ణారెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించడం జరుగుతున్నది. ముందుగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో రామక్రిష్ణారెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ రఘురామయ్య గాలివీటి వివేకానంద రెడ్డి, గాలివీటి వీరనాగిరెడ్డిలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయన్నారు. చదువు పాటు క్రీడలకు కూడా సమాన ప్రధాన్యత ఇవ్వలన్నారు. అందుకు ఈ క్రీడా మైదానం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. మండల స్థాయిలో ప్రత్యేక క్రీడా మైదానం ఏర్పాటు చేయడం పట్ల ఆ ధాతలకు అభినందనలు తెలిపారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమమంలో జెడ్పీటీసీ శివరాం, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రఘురామయ్య, మదనపల్లె ప్రముఖ ఆర్థో డాక్టర్ కొండా విశ్వకిరణ్ రెడ్డి, బరోడా బ్యాంక్ రీజనల్ మేనేజర్ అమర్‌నాధ రెడ్డి ఎంపీటీసీ పురుషోత్తం రెడ్డి, వైసిపి సీనియర్ నాయకుడు కుళాయి రెడ్డి, ధర్మారెడ్డి, మాజీ ఉత్తమ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, సచివాలయ కన్వీనర్ నరేష్, రామ, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# అనారోగ్య మహిళకు ముక్కా ఫౌండేషన్ చేయూత

**చిట్వేలి, జనవరి 3 ప్రభాతవార్త**



చిట్వేలి గ్రామం బ్రాహ్మణ వీధికి చెందిన ఆవుల జయమ్మ కుటుంబ సభ్యులకు ముక్కా ఫౌండేషన్ బుధవారం 50 వేలను చెక్కు రూపంలో అందించారు. జయమ్మ కడుపులో ఇన్ఫెక్షన్ కారణంగా కిడ్నీ చెడిపోయి శరీరమంతా బొబ్బలతో నిండి ఏలూరు సిఎం ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ముక్కా ఫౌండేషన్ రూపానందరెడ్డి కుమారుడు ముక్కా సాయివికాస్‌రెడ్డి 50 వేల రూపాయల సహాయం అందిస్తూ తదుపరి చికిత్సకు కూడా సాయి సాయమందిస్తామని మాటిచ్చారు. వారి దాతృత్వానికి బాధ్యత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, ముద్దా తిరుమల్‌రెడ్డి, సిహెచ్ఎస్ హెల్ప్‌లైన్ సొసైటి సభ్యులు గాడి ఇంతియాజ్, షబ్బీర్, గాలా శివారెడ్డి, మన్నూరు శివారెడ్డి, రోళ్ల మోహన్, బొంతల నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి శివప్రసాద్‌రాజు, సర్పంచ్ గుత్తి నరసింహా, వైస్ ఎంపిపి సుబ్రమణ్యంరెడ్డి, చిన్న, కరిముల్ల తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించాం

**బి.కొత్తకోట, జనవరి 3, ప్రభాతవార్త:**

బి.కొత్తకోట మండలం గొ ల్లపల్లె, తుమ్మలగుట్ట, బండా రువారిపల్లె పంచాయతీలలో జరిగిన గడప గడపకు ఎమ్మె ల్యే కార్యక్రమం విజయవంతంగా జరిగింది. బుధవారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి రఘునాథపురంలో కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రతి గడపలో ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ జగన్ ప్రభుత్వం ద్వారా వచ్చిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను అడిగి తెలుసుకొని సమస్యలుంటే వెంటనే తన దృష్టికి తేవాలని యుద్ధ ప్రాతిపదికన పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బండారువారిపల్లెలో ఓ గృహిణి ఎమ్మెల్యే ఎదుట ప్రభుత్వం నుంచి వచ్చిన సంక్షేమ పథకాలు అమ్మఒడి, పలు రకాల పథకాలు తనకు వచ్చాయని సీఎం జగన్ పాలనలో మేము సుఖంగా ఉన్నామని సంతోషం వెలిబుచ్చారు. రాబోయే ఎన్నికల్లో సైతం సీఎంగా జగన్‌ను గెలిపించాలని తనను ఎమ్మెల్యే గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు తహసీల్దారు రఫీక్ అహ్మద్, ఎంపీడీవో శంకరయ్య, సచివాలయ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు, వాలంటీర్లు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.